

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 6 నవంబర్ 2025 16 పేజీలు






జనసంద్రమైన కాళేశ్వరం క్షేత్రం..

కార్తీక దీపాలతో మురిసిపోయిన త్రివేణి తీరం..

భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం...

పాలు పండ్లు వితరణ చేసిన ఆలయ అధికారులు

సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం,

జ్వాలాతోరణం నిర్వహించిన ఆలయ అధికారులు...

అభిషేక పూజలు లడ్డు ప్రసాదాలపై

రూ. 9,45,000 ఆదాయం..

## కాళేశ్వర ఆలయం

# కార్తీకమయం..

మహదేవపూర్, ప్రభాతవార్త : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవాలయానికి బుధవారం భక్తులు పోటెత్తారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల నుండి భక్తులు స్వామివారి దర్శనానికి అధిక సంఖ్యలో విచ్చేశారు. ముందుగా త్రివేణి సంగమ తీరంలో పుణ్యస్నానాలు ఆచరించి సైకతలింగాలను తయారుచేసి మొక్కులు చెల్లించారు. మహిళలు దీపాలు వెలిగించి గోదావరి నదిలో వదిలారు. కార్తీక పౌర్ణమి రోజున 365 వత్తులు కలిగిన దీపాన్ని శివాలయాల్లో వెలిగిస్తే సంవత్సరం మొత్తం దీపారాధన చేసినంత పుణ్యఫలం దక్కుతుందని భక్తుల నమ్మకం. శివుడికి అత్యంత ప్రీతి పాత్రమైన రోజు కార్తీక పౌర్ణమి కావడంతో పౌర్ణమి రోజున శివునికి రుద్రాభిషేకం నిర్వహిస్తే సకల దోషాలు తొలగిపోయి శుభాలు కలుగుతాయని భక్తుల పేర్కొన్నారు.

2లో

## పలిమెల అడవుల్లో బీభత్సం సృష్టించిన

# సుడిగాలి..!

లెంకలగడ్డ సమీపంలో ప్రకృతి బీభత్సం

తీవ్రంగా పంటలు నష్టపోయిన రైతులు..

2లో

సుమారు 2 కిలోమీటర్ల మేర సుడిగాలితో నేలకొరిగిన చెట్లు..!



మహదేవపూర్(పలిమెల), నవంబర్ 5, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలంలో మంగళవారం సాయంత్రం క్లౌడ్ బరెస్ట్ అయినట్లు స్థానికులు ఆలస్యంగా తెలిపారు. లెంకల గడ్డలో ఒక్కసారిగా వచ్చిన క్లౌడ్ బరెస్ట్‌తో సుమారు రెండు కిలోమీటర్ల మేర పంటల పొలాలు నెలకొరిగాయి. సుమారు 20ఎకరాల పత్తి, 10ఎకరాల మిర్చి, 10ఎకరాల వరి నేలవాలినట్లు తెలిపారు. అడవి లోని చెట్లన్ని నేలవాలినట్లు తెలిపారు. గతంలో ములుగు జిల్లా మేడారం తాడ్వాయి అడవుల్లో జరిగిన తరహాలో భారీ ఈదురు గాలుల తరహాలో లాగే పలిమెల మండలంలో జరుగడం చర్చకు దారితీసింది.



లేబర్ ఇన్సూరెన్స్ లో కొత్త దోపిడి

బతికి ఉన్న మనిషి కి డెత్ సర్టిఫికెట్

బయటపడ్డ దొంగల బాగోతం

అధికారుల నిర్లక్ష్యం కంగుతిన్న బాధితురాలు

2లో

## బతికి ఉండగానే చంపిన

# మోసగాళ్లు...




వరంగల్ సిటి ప్రభాతవార్త : లేబర్ ఇన్సూరెన్స్ డబ్బుల కోసం బతికి ఉన్న మనిషిని చనిపోయినట్టు సృష్టించి ఇన్సూరెన్స్ డబ్బులు కాజేయాలని చూసిన మోసగాండ్ల బరితెగింపు పై బాధితురాలు కంగు తిన్నారు. ఏకంగా ప్రమాదకర మరణముగా సృష్టించి ఆరు లక్షల ముప్పై వెయ్యిల రూపాయలను తమ ఖాతాలో జమ చేసుకోవడం కోసం ఏకంగా బ్రతికి ఉన్న మనిషిని చనిపోయినట్టు ముల్కనూర్ ఏరియా దగ్గర ఒక గ్రామంలోని ఈ సేవా ద్వారా డెత్ సర్టిఫికెట్ సృష్టించి కొత్త రకం దొపిడికి తెర లేపారు.లేబర్ ఆఫిస్ లో దొంగల మూట అధికారుల తో కుమ్మక్కై చనిపోయినట్టు నా పేరు మీద డెత్ సర్టిఫికెట్ సృష్టించి ఇన్సూరెన్స్ క్లైమ్ చేశారని బాధితురాలు తన గోడును వెళ్లబోసుకున్నారు.

# బతికి ఉండగానే చంపిన మోసగాళ్లు..

## లేబర్ ఇన్సూరెన్స్ లో కొత్త దోపిడి
## బతికి ఉన్న మనిషి కి డెత్ సర్టిఫికెట్
## బయటపడ్డ దొంగల బాగోతం
## అధికారుల నిర్లక్ష్యం కంగుతిన్న బాధితురాలు

**వరంగల్ సిటి నవంబర్5 ప్రభాతవార్త :** లేబర్ ఇన్సూరెన్స్ డబ్బుల కోసం బతికి ఉన్న మనిషిని చనిపోయినట్టు సృష్టించి ఇన్సూరెన్స్ డబ్బులు కాజేయాలని చూసినా మోసగాండ్ల బరితెగింపు పై బాధితురాలు కంగు తిన్నారు.ఏకంగా ప్రమాదకర మరణముగా సృష్టించి ఆరు లక్షల ముప్పై వెయ్యిల రూపాయలను తమ ఖాతాలో జమ చేసుకోవడం కోసం ఏకంగా బ్రతికి ఉన్న మనిషిని చనిపోయినట్టు ముల్కనూర్ ఏరియా దగ్గర ఒక గ్రామంలోని ఈ సేవా ద్వారా డెత్ సర్టిఫికెట్ సృష్టించి కొత్త రకం దోపిడికి తెర లేపారు.లేబర్ ఆఫీస్ లో దొంగల ముఠా అధికారుల తో కుమ్మక్కై చనిపోయినట్టు నా పేరు మీద డెత్ సర్టిఫికెట్ సృష్టించి ఇన్సూరెన్స్ క్లైమ్ చేశారని బాధితురాలు తన గోడును వెళ్లబోసుకున్నారు. వివరాల్లోకి వెళ్ళితే వరంగల్ జిల్లా కొత్తకోట గ్రామానికి చెందిన రాసమల్ల రజిత భర్త మధు నిర్మాణ రంగ కూలీ పని చేసుకొని జీవనం సాగిస్తున్నారు.రోజు వారి కూలీ పని చేస్తున్న క్రమంలో రజిత కు ప్రమాదం జరుగడంతో లేబర్ ఇన్సూరెన్స్ లో భాగంగా ఆసుపత్రి ఖర్చుల కోసం క్లైమ్ చేయడానికి వెళ్లగా అసలు బాగోతం బయటపడిందని బాధితురాలు తెలిపారు.ఈ విషయం జరిగి


The Following Claim Registration for Telangana Building and Other Construction Board Worker is done through e-Seva.

| | | |
|---|---|---|
| REGISTRATION NO | ALOWGL3/2020/05443 | |
| WORKER NAME | Sri/Smt./Kum. Rasamalla Rajitha | |
| MOBILE NO | 7337598757 | |
| WELFARE SCHEME | Accidental Death & Funeral Expenses | |
| WELFARE SUB-SCHEME | Fatal Accident Relief(Accidental Death) | |
| ESEVA Centre Details: | CSP Name & Staff ID | Counter |
| Transaction No | dt. 2024-12-22 09:38:38 from ESEVA & TS-RFWL065-1 | 1 |
| 11T381400005022 | | |

సంవత్సరం దాటిందని,మాకు తెలిసిన వెంటనే లేబర్ అధికారిని అడగగా పరిష్కారం చూపెడతానని చెప్పి,ఆరు నెలలు గడిచిన ఇంతవరకు అధికారులు పరిష్కారం చూపకుండా ఆఫీస్ చుట్టూ తిప్పుతున్నారే తప్ప న్యాయం చేయడం లేదని బాధితురాలు వాపోతున్నారు.లేబర్ ఆఫీస్ ను అడ్డగా చేసుకున్న మోసగాళ్లు అధికారుల నిర్లక్ష్య ధోరణి ని ఆసరా చేసుకున్నారో,లేక ఏమైనా ఆశా చూపించారో గాని ఇంత వరకు విచారణ జరిపించకపోవడం ఏంటాని బాధితురాలు,నిర్మాణ సంఘాల నాయకులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైన పై అధికారులు చొరవ చూపి బతికున్న రజిత ను చనిపోయినట్టు డెత్ సర్టిఫికెట్ సృష్టించిన వారిపై,లేబర్ ఆఫీస్ లో సహకరించిన వారి పై కఠిన చర్యలు తీసుకోని బాధితురాలుకు న్యాయం చేయాలని నిర్మాణ రంగ నాయకులు,బాధిత కుటుంబ సభ్యులు కోరారు.ఒక వేళ నిర్లక్ష్యం చేస్తే పెద్ద ఎత్తున సంఘాలను కూడా కట్టి న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# నేటి నుండి.. రాష్ట్ర వ్యాప్తంగా
# పత్తి కొనుగోళ్లు నిలిపివేస్తున్నాం..

## రాష్ట్ర కాటన్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు రవీందర్ వెల్లడి..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఆరుగాలం కష్టించి లక్షలాది రూపాయల అప్పులు చేసి పత్తి పంటలకు పెట్టుబడులు పెట్టిన అతివృష్టి, అనావృష్టిల వల్ల రైతన్నలు పత్తి పువ్వులా గా నేలరాలిపోతున్నారు. అప్పుల ఊబిలో కూరి మసకబారి పోతున్నారు. చివరికి రైతులు బ్రతుకులు గుడ్డి పత్తిలా తయారయ్యాయి. ఒకపక్క అప్పుల వాళ్ల వేదింపులు, మరోపక్క కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) అధికారులు ఈయేడు రైతుల నుండి పత్తి కొనుగోళ్లకు వారు పెట్టిన నిబంధనలు రైతాంగానికి ఉరితాళ్లు లాగా మారుతున్నాయని, జిన్నింగ్, ప్రిస్సింగ్ మిల్లులలో పనులు లేక కూలీలు రోడ్డున పడుతున్నారని రైతులపై పెట్టిన నిబంధనల సడలింపు కోసం డిమాండ్ చేస్తూ గురువారం 6వ తేది నుండి రాష్ట్ర వ్యాప్తంగా 322 మిల్లుల యాజమాన్యాలు ప్రైవేట్ రంగంలో పత్తి కొనుగోళ్లను నిలిపివేస్తున్నట్లు తెలంగాణ కాటన్ మిల్లర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి జమ్మికుంటలో విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండాయా అధికారులు జాబ్ వర్క్ టెండర్ ఫైనలేజేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్ర మొత్తానికి పిలువాయి రేటు 1440 రూపాయలుగా నిర్ణయించిందని, 322 కాటన్ జిన్నింగ్ పరిశ్రమలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నోటిఫై చేయడం జరిగిందని, దీనిని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు సమక్షంలో ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 విధానంలో వెసులు బాటు కల్పించి అన్ని మిల్లులను నడిపే విధంగా నరుకు అలాట్‌మెంట్ చేస్తామని మంత్రి ఇచ్చిన హామీ ఇప్పటి వరకు సిసిఐ అధికారులు అమలు చేయకపోవడం దురదృష్ట కరమని రాష్ట్ర అధ్యక్షులు రవీందర్ రెడ్డి వెల్లడించారు. దీని ఫలితంగా జాబ్ వర్క్ అలాట్‌మెంట్ కొన్ని మిల్లులకు జరిగి మిగితా చాలా మిల్లులకు అలాట్ మెంట్ లేకపోవడంతో తెలంగాణ రాష్ట్రంలోని 33జిల్లాల పరిధిలోని కాటన్ మిల్లులకు అనేక ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కూలీలు ఇక్కడ మిల్లులు నడవక, పని లేక వెనుతిరిగి పోతున్నారని రవీందర్ రెడ్డి విచారం వ్యక్తం చేసారు. ఇప్పటికే అనేక మిల్లులు నడవలేని పరిస్థితులు ఎర్పడగా, మరికొన్ని మిల్లులు మూతపడే పరిస్థితులు దాపరించాయని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

మిల్లులను నడపాలని ప్రభుత్వం కపాస్ కిసాన్ యాప్ ద్వారా పత్తి కొనుగోళ్లలో రైతులకు ఎదురువుతున్న ఇబ్బందులపై సిసిఐ అధికారులు రైతులు పండించిన పత్తి పంటను కొనడానికి ఎకరాకు 12క్వింటాళ్ల పరిమితిని ప్రస్తుతం ఎకరాకు 7 క్వింటాల్‌క తగ్గించడం వల్ల రైతులు మిల్లులకు వచ్చిన తర్వాత ఎదురవుతున్న నిబంధనల కఠినతరం వల్ల రైతులతో పాటు తెలంగాణ రాష్ట్ర కాటన్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం సిసిఐ దృష్టికి గత నెల 30న విన్నవించినప్పటికి ఈరోజు వరకు పరిష్కారం చూపించకపోవడం రైతులను, మిల్లర్లను ఇబ్బందులకు గురిచేసినట్లు కాదా..? అంటూ రవీందర్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. ఈ సమస్యలపై రాష్ట్ర కాటన్ అసోసియేషన్ ఈ నెల 2వ తేదిన మరో వినతి పత్రం ఇచ్చినప్పటికి సిసిఐ నుండి స్పందన లేకపోవడంతో ఆరోవ తేది గురువారం నుండి ప్రైవేట్, సిసిఐ పత్తి కొనుగోళ్ల నిరవధికంగా పత్తి కొనుగోళ్లు నిలిపివేయాలని రాష్ట్ర సంఘం తీర్మానించినట్లు రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, మార్కెటింగ్ శాఖ అధికారులు తక్షణమే సమస్యలపై పరిష్కారం చూపాలని రైతాంగాన్ని ఆదుకోవాలని కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్‌కు సమాచారం అందించడం జరిగిందన్నారు. గురువారం నుండి ప్రైవేట్, సిసిఐ పత్తి కొనుగోళ్ల చేసే అధికారులు నిరవధికంగా కొనుగోళ్ల బంద్ చేయుటకు నిర్ణయించడం జరిగిందని ఈ అనివార్యపరిస్థితులను రైతు సోదరులు దయచేసి వ్యవసాయ మార్కెట్‌లకు గానీ, కాటన్ జన్నింగ్ మిల్లులకు గానీ, పత్తిని తీసుకురావద్దని, వచ్చి ఇబ్బందులకు గురికావద్దని రాష్ట్ర కాటన్ అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి తన ప్రకటనలో వెల్లడించారు.



# కాళేశ్వర ఆలయం కార్తీకమయం..

## -జనసంద్రమైన కాళేశ్వరం క్షేత్రం..
## -కార్తీక దీపాలతో మురిసిపోయిన త్రివేణి తీరం..
## -భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం...
## -భక్తులకు పాలు పండ్లు వితరణ చేసిన ఆలయ అధికారులు
## -సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం, జ్వాలాతోరణం నిర్వహించిన ఆలయ అధికారులు...
## -అభిషేక పూజలు లడ్డు ప్రసాదాలపై 9,45,000 ఆదాయం..

**మహదేవపూర్, నవంబర్ 5, ప్రభాతవార్త :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం దక్షి ణ కాశీగా పేరుగాంచిన శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవాలయానికి బుధవారం భక్తులు పోటెత్తారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల నుండి భక్తులు స్వామివారి దర్శనానికి అధిక సంఖ్యలో విచ్చేశారు. ముందుగా త్రివేణి సంగమ తీరంలో పుణ్యస్నానాలు ఆచరించి సైకతలింగాలను తయారుచేసి మొక్కులు చెల్లించారు. మహిళలు దీపాలు వెలిగించి గోదావరి నదిలో వదిలారు. కార్తీక పౌర్ణమి రోజున 365 వత్తులు కలిగిన దీపాన్ని శివాలయాల్లో వెలిగిస్తే సంవత్సరం మొత్తం దీపారాధన చేసినంత పుణ్యఫలం దక్కుతుందని భక్తుల నమ్మకం. శివుడికి అత్యంత ప్రీతి పాత్రమైన రోజు కార్తీక పౌర్ణమి కావడంతో పౌర్ణమి రోజున శివునికి రుద్రాభిషేకం నిర్వహిస్తే సకల దోషాలు తొలగిపోయి శుభాలు కలుగుతాయని భక్తుల పేర్కొన్నారు.ఉదయం ఐదు గంటల నుండి స్వామివారి దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ఆలయ అధికారులు కాళేశ్వరం పోలీసులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేశారు. స్వామివారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ శుభానందదేవి పార్వతి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక కుంకుమార్చన పూజలు చేశారు. అనంతరం ఉసిరి చెట్టు వద్ద ముగ్గులు వేసి లక్ష వత్తుల దీపాలు వెలిగించి ప్రదక్షిణలు చేశారు. దర్శనార్థం క్యూ లైన్‌లో నిలుచున్న భక్తులకు ఆలయ అధికారులు అరటి పండ్లు అదేవిధంగా ఆలయ ప్రాంగణంలో పాలు వితరణ చేశారు. సాయంత్రం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం, సరస్వతి ఘాట్ వద్ద నిత్య నదిహారతి అర్చకులు నిర్వహించారు. భక్తుల రద్దీతో కాళేశ్వరం పరిసర ప్రాంతాలు జనసంద్రంగా మారాయి. ఆలయానికి అభిషేకం, లడ్డు ప్రసాదాలపై 9,45,000/- రూపాయల ఆదాయం సమకూరినట్లు దేవస్థాన అధికారులు తెలిపారు.

# పలిమెల అడవుల్లో
# బీభత్సం సృష్టించిన సుడిగాలి..!

## -లెంకలగడ్డ సమీపంలో ప్రకృతి బీభత్సం
## -తీవ్రంగా పంటలు నష్టపోయిన రైతులు..
## -సుమారు 2 కిలోమీటర్ల మేర సుడిగాలితో నేలకొరిగిన చెట్లు..!

**మహదేవపూర్(పలిమెల), నవంబర్ 5, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలంలో మంగళవారం సాయంత్రం క్లౌడ్ బరెస్ట్ అయినట్లు స్థానికులు ఆలస్యంగా తెలిపారు. లెంకల గడ్డలో ఒక్కసారిగా వచ్చిన క్లౌడ్ బరెస్ట్‌తో సుమారు రెండు కిలోమీటర్ల మేర పంటల పొలాలు నెలకొరిగాయి. సుమారు 20ఎకరాల పత్తి, 10ఎకరాల మిర్చి, 10ఎకరాల వరి నేలవాలినట్లు తెలిపారు. అడవి లోని చెట్లన్ని నేలవాలినట్లు తెలిపారు. గతంలో ములుగు జిల్లా మేడారం తాడ్వాయి అడవుల్లో జరిగిన తరహాలో భారీ ఈదురు గాలుల తరహాలో లాగే పలిమెల మండలంలో జరుగడం చర్చకు దారితీసింది.



# రాజన్న భీమన్న క్షేత్రంలో కార్తీక పౌర్ణమి సందడి

## - శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు
## - ఆలయాలకు పోటెత్తిన భక్తులు
## - 365 వత్తులతో దీపాలు వెలిగించిన మహిళలు

**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర భీమేశ్వర క్షేత్రంలో బుధవారం కార్తీక పౌర్ణమి సందడి నెలకొంది. శివనామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. 365 వత్తులతో మహిళలు నేతి దీపాలు వెలిగించారు. పౌర్ణమి సందర్భంగా ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. కార్తీక మాసంలో చేసే స్నానం, జపం, తపస్సు, దాన ధర్మాలు, ఉపవాసాలు, అనంత పుణ్య ఫలాలను ఇస్తాయని కార్తీక పురాణం చెబుతోంది. అందుకే ఈ ఏడాదంతా ఎలా ఉన్న, ఆ స్వామిని ప్రసన్నం చేసుకునేందుకు ఈ మాసమంతా ఆధ్యాత్మిక ఆనందమ య వాతావరణం, పూజలు, అన్నదానం, జపం, ఈ మాసంలో ఉపవాసాలు చేసిన వారికి పుణ్య ఫలం లభిస్తుందని భక్తుల విశ్వాసం. ముఖ్యంగా దీపారాధన శ్రేష్టమని, దీన్ని నైవేద్యంగా పెట్టడం వల్ల సర్వ పాపాలు తొలిగిపోయి మోక్ష ప్రాప్తి కలుగుతుందని విశ్వాసం. కార్తీక పౌర్ణమి రోజున హరుడు త్రిపురాసుడిని సంహరించినట్లు పురాణాలు చెబుతున్నాయి. దీనికి గుర్తుగా తులసి చెట్టు వద్ద మహిళలు 365 వత్తులను నేతితో వెలిగిస్తారు. చిన్నా పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఇంట్లో తలంటు స్నానం చేసి, పూజలు చేసి, ఆయాలను సందర్శిస్తారు. శివుని ఆరాధించే భక్తులు ఉపవాస దీక్షలు చేసి ప్రదోష కాలంలో స్వామికి అభిషేకం చేసి, మారేడు దళాలతో పూజలు చేస్తారు.

# రాజన్న భీమన్న క్షేత్రంలో భక్తజన సందోహం

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి, భీమేశ్వర క్షేత్రం భక్తులతో జన సందోహంగా మారింది. కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. భక్తులతో ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపో యాయి. అశేష సంఖ్యలో హాజరైన భక్తులతో క్యూలైన్లు నిండిపోయాయి. దర్శనం కోసం గంటల తరబడి క్యూలైన్లలో భక్తులు వేచి ఉన్నారు. దర్శనాని కి నాలుగు గంటల సమయం పట్టింది. మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో కార్తీక దీపాలు వెలిగించారు. తలనీలాలు, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. కల్యా ణాలు, సత్యనారాయణ వ్రతాలు జరుపుకున్నారు. బుధవారం ఒక్క రోజే 30వేలకు పైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు

కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయంలో బుధవారం అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం 6గంటలకు స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. షిఫ్ట్ పద్ధతిన భక్తులకు సత్యనారా యణ వ్రతాలు చేసుకునే విధంగా వీలు కల్పించారు. భీమేశ్వర స్వామి ఆలయంలో మహాలింగార్చన గావించారు. రాత్రి 7గంటలకు ఆలయం ముందు జ్వాలాతోరణం నిర్వహించారు. జ్వాలా తోరణం చూసేందుకు భక్తులు బారులు తీరారు. రాత్రి 9గంటలకు నిషి పూజ చేశారు. అనంతరం స్వామివారికి మహాపూజ జరిపించారు.

## వర్షాలకు ధ్వంసమైన రహదారి

### - మరమ్మతు చేయించాలని కలెక్టర్‌కు వినతి

*రఘునాథపల్లి, నవంబరు 5 ప్రభాతవార్త :*
మండలంలోని జీబితండా గ్రామపంచాయతీ పరిధిలోని గొర్రెబోడు తండాకు గ్రామస్తులు ఇటీవల చోటుచేసుకున్న భారీవర్షాల కారణంగా తండాకు వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసమై రాకపోకలకు ఇబ్బంది కలుగుతున్నదని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషాకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా తండావాసులు మాట్లాడుతూ మేకలగట్టు



గ్రామం నుండి సుమారు 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న తండాలో సుమారు 50కుటుంబాలకుపైగా నివసిస్తూ, వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు. ప్రతిరోజు గ్రామానికి వెళ్లి నిత్యావసర వస్తువులు తెచ్చుకోవడం, విద్యార్థులు పాఠశాలకు వెళ్లడం,



రోగులు ఆసుపత్రులకు వెళ్లడం వంటి పనులకోసం ఈ రహదారినే ఉపయోగిస్తామని ప్రస్తుతం రహదారి పూర్తిగా పాడైపోవడం వలన మాకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఇతర మార్గం లేకపోవడంతో వర్షాకాలంలో రాకపోకలు పూర్తిగా అడ్డంకి అవుతున్నాయన్నారు. దయచేసి తండాకు వెళ్లే ఈ రహదారిని అత్యవసర ప్రాతిపదికన మరమ్మత్తు చేయించవలసిందిగా కలెక్టర్‌కు వినతిపత్రం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలోతు శ్రీరాములు నాయక్, మాలోతు పెద్ద ఈరియా నాయక్, నేనావత్ బిక్షపతి నాయక్, నేనావత్ బిఖ్యా నాయక్, నేనావత్ తిరుపతి నాయక్, నేనావత్ మల్లయ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్దేశ్వరాలయంలో అన్నప్రసాద వితరణ

*బచ్చన్నపేట, నవంబరు 5 ప్రభాతవార్త :*
తెలంగాణలో ప్రముఖ శైవ క్షేత్రాలలో ఒకటైన కొడవటూరు సిద్దేశ్వరస్వామి దేవస్థానంలో కార్తిక పౌర్ణమి పురస్కరించుకొని బచ్చన్నపేట మండలకేంద్రంకు చెందిన సందెల కవిత శ్రీధర్ దంపతుల ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దేశ్వరస్వామి ఆలయంలో స్వామికి మొక్కుకున్నమని స్వామి వారు మొక్కులు తిర్చిన సందర్భంగా స్వామి వారి మొక్కులు చెల్లించుకొని మహాఅన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించమన్నారు. సిద్దేశ్వర స్వామి సన్నిదికి మన తెలంగాణ నుండే కాకుండా ఇతర రాష్ట్రల నుండి భక్తులు ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సందెల కవిత, శ్రీధర్, కుమార్తెలు సిరి, వెన్నెల, సందెక వెంకటేష్ పాల్గొన్నారు.



## జనరిక్ మందుల షాపులను ప్రారంభించిన ఎస్ఐ శ్రీదేవి

*తరిగొప్పుల, నవంబరు 5 ప్రభాతవార్త :*
జనరిక్ ఔషధాలు ఆరోగ్య సంరక్షణలో ముఖ్య పాత్ర పోషిస్తాయని తరిగొప్పుల ఎస్ఐ గుగులోతు శ్రీదేవి తెలిపారు. తరిగొప్పుల మండలకేంద్రంలో బుధవారం ప్రధానమంత్రి భారతీయ జనరిక్ ఔషధ



కేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. జనరిక్ మందులు భద్రతమైన సమర్ధవంతమైన తక్కువ ఖర్చుతో లభించే బ్రాండెడ్ ఔషధాల ప్రత్యామ్నాయంగా అందుబాటులో ఉంటాయన్నారు. జనరిక్ ఔషధాల ధర సుమారుగా 80నుంచి 90శాతం తక్కువగా ఉంటుందని, ప్రపంచ ఆరోగ్య సంరక్షణలో జనరిక్ ఔషధం ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. దేశంలో సన్‌ఫార్మా, సిప్లా డాక్టర్ రెడ్డిస్ భారతీయ కంపెనీలు ప్రపంచ వ్యాప్తంగా జనరిక్ ఔషదాలను తయారు చేస్తున్నాయని తెలిపారు. ప్రజలందరు జనరిక్ మందుల షాపులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పశువుల అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తులు అరెస్ట్.

### పట్టుబడిన పశువులు గోశాలకు తరలింపు.

*ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,*
ములుగు జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జంగాలపల్లి క్రాస్ రోడ్ వద్ద బుధవారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో ములుగు పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో గిఫ్ 36 గి 4564 నెంబర్ గల డీసీఎం గూడ్స్ వెహికల్ లో మొత్తం 30పశువులు (ఎద్దులు, ఆవులు) బంధించి ఉన్నాయి. ఈ వాహనంలో డ్రైవర్ బాంజూరు కుమార్, వాహన యజమాని యండి ఫకృద్దీన్, పశువుల యజమానులు సంపంగి మహేష్, ఎండి మోసిన్, ఎండి ఇంతియాజ్ అనే5గురు వ్యక్తుల పై కేసు నమోదు చేసి ఆ పశువులను గోశాలకు తరలించడం జరిగింది. ఉదయం 5 గంటల సమయంలో జంగాలపల్లి క్రాస్ రోడ్ వద్ద వాహన తనిఖీలు చేయుచుండగా గిబి 12 గి 2214 నెంబర్ గల డీసీఎం గూడ్స్‌వెహికల్ లో మొత్తం 14పశువులు (2ఎద్దులు 7 ఆవులు 5దూడలు) బంధించి ఉన్నాయి. ఈ వాహన డ్రైవర్, ఎండి లతీఫ్, డ్రైవర్ సహాయకుడునవీద్, వాహనం, పశువుల యజమాని యండి మోసిన్ అనే వ్యక్తి తో సహా మొత్తం ముగ్గురు వ్యక్తుల పై కేసు నమోదు చేసి, ఆ పశువులను గోశాలకు తరలించడం జరిగింది. పై వాహన తనిఖీలలో ములుగు ఎస్ హెచ్ ఓ సిహెచ్ వెంకటేశ్వరరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.









## మద్యం మత్తులో ఆత్మహత్య.

*వెంకటాపురం ప్రభాత వార్త,*
ఏజెన్సీలో విచ్చలవిడిగా ఉన్న బెల్టు షాపులలో మద్యం ఏరులై పారుతుందని ఎన్నోసార్లు ప్రజా సంఘాలు గొంతు చించుకున్న సంబంధిత శాఖ అధికారులు కాలు కదిపిన పాపానపోలేదు. రెక్కాడితే కానీ డొక్కనిండని నిరుపేదల కష్టం బెల్ట్ షాపుల పాలవుతోంది. ఏజెన్సీ ప్రాంతంలోమద్యానికి బానిసైన యువత నేడు బతుకు భారంగా గడుపుతున్నారు. ఈ ఘటనకు అద్దం పట్టే సంఘటన వెంకటాపురం మండలంలోని రామచంద్రపురం గ్రామంలో జరిగింది. విషయం పూర్వాపరాలలోకి వెళితే పర్షిక రాజు(38) అనే గిరిజన యువకుడు మద్యానికి బానిసై గత కొంతకాలంగా ఏ పని చేయకుండా నిత్యం మద్యం సేవిస్తూ తిరుగుతున్నాడు. ఈ క్రమంలో మద్యం సేవించడానికి డబ్బులు కావాలని తన భార్యను సైతం ఇబ్బంది పెట్టేవాడని సమాచారం. మంగళవారం ఉదయం మద్యం సేవించి ఇంటికి వచ్చిన రాజు తన భార్య అయిన వెంకటలక్ష్మి ్మ ని ఇంకా మద్యం తాగడానికి డబ్బులు కావాలని అడగగా ఆమె అతనికి మద్యం తాగ వద్దని చెప్పి డబ్బులు ఇవ్వకపోవడం వలన అతను తాగిన మైకంలో మనస్థాపం చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటి పైకప్పు రేకులకు ఉన్న ఇనుప గొట్టానికి చున్నీతో ఉరివేసుకొని చనిపోయినాడని మృతుని భార్య, ఫిర్యాదురాలు పర్షిక వెంకటలక్ష్మి ్మ పోలీస్ స్టేషన్ కు వచ్చి దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైనదని వెంకటాపురం పోలీసు వారు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

## నీటి కుంటలో పడి రైతు మృతి.

**అడవి పందులు వెంట పడగా తప్పించుకునే క్రమంలో కుంటలో పడిన రైతు.**

**ఈత రాకపోవడంతో నీటి కుంటలు మృతి చెందిన రైతు.**

*ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,*
అడవి పందులు వెంట పడి దాడి చేస్తున్న క్రమంలో తప్పించుకునే సందర్భంలో కుంటలో పడి ఈత రాక రైతు మృతి చెందిన విషాద ఘటన దేవగిరి పట్టణంలో జరిగింది. ఈ విషాద ఘటన విషయం పూర్వపరాలలోకి వెళితే.. దేవగిరిపట్నం గ్రామానికి చెందిన రైతు కుందురు వెంకటేశ్వర రెడ్డి(65) బుధవారం ఉదయం తన పంట పొలం వద్దకు వెళ్లాడు. పంట పరిశీలిస్తుండగా హఠాత్తుగా అడవి పందులు దాడి చేశాయి. ఆ అడివి పందులు వెంటపడగా తప్పించుకునే క్రమమంలో మృతుడు ప్రక్కన ఉన్న కుంటలో పడి ఈత రాకపోవడంతో చనిపోయాడు. స్థానికంగా ఉన్న ప్రక్క రైతులు చూసి వారి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడం జరిగింది. మృతునికి యొక్క కొడుకు కుందూరు సంజీవ రెడ్డి ఇచ్చిన దరఖాస్తు మేరకు 194 బిఎన్ఎస్ఎస్ ప్రకారం కేసు నమోదు చేసి, పంచనామా చేసి మృతదేహాన్ని వారి బంధువులకు అప్పగించారు.

## రాష్ట్ర వ్యాయామ ఉత్తమ ఉపాధ్యాయుడు రాజనర్సు ఇక లేడు..

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంటకు చెందిన మద్దురి రాజనర్సు (65) బుధవారం రాత్రి గుండెపోటుతో ఆకస్మికంగా హైద్రాబాద్ ఆసుపత్రిలో మృతి చెందగా, ఆయన పార్థీవదేహాన్ని కుటుంబీకులు జమ్మికుంటకు తీసుకువచ్చారు. మద్దూరి ఇక లేడన్న విషయం జమ్మికుంట పట్టణంలో, పరిసర ప్రాంతంలో దావనంలా వ్యాపించడంతో వందలాది మంది ఆయన వద్ద విద్య నేర్చుకున్న శిక్షులు, తోటి వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు అశేశంగా తరలివచ్చి ఆయన పార్థీవ దేహానికి నివాళులు అర్పించారు. రాజనర్సు కూనారం, మంగపేట, వీణవంక మండలం, వీణవంక బేతిగల్‌తో పాటు అనేక పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయుడిగా 35 సంవత్సరాల పాటు విద్యార్థి లోకానికి సేవలందించారు. ప్రత్యేకంగా రాజనర్సు వద్ద క్రీడల్లో శిక్షణ పొందిన వందలాది మంది విద్యార్థులు, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో స్పోర్ట్‌లో అనేక పథకాలు గెలుచుకున్నారు. వందలాది మంది విద్యార్థులు పోలీస్ శాఖలో హోంగార్డుల నుండి సబ్ ఇన్స్‌స్పెక్టర్ వరకు ఉద్యోగాలు పొందారు. ఇటు కరీంనగర్ జిల్లాలోను తెలంగాణ రాష్ట్రంలో వ్యాయామ ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు అందుకున్నారు. ఆయన మృతి క్రీడా లోకానికి తీరని లోటు అని పలువురు ఉపాధ్యాయులు అబివర్ణించారు. రాజనర్సు మృతి పట్ల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్, మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, హుజురాబాద్ పార్లమెంట్ సభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌లు రాజనర్సు మృతికి వారి ప్రగాఢ సంతాపం తెలిపారు.

# కాటారం వార్త

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**-యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చీటూరి మహేష్ గౌడ్**

**-రేగులగూడెం యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ నియామకం**

**-యూత్ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షునిగా గంధం రజినీకాంత్**



కాటారం, నవంబర్ 5, ప్రభాతవార్త

కాటారం మండలం రేగులగూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీనుబాబు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివచరణ్ రెడ్డి, మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్ సూచన మేరకు కాటారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీటూరి మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో రేగులగూడెం యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ కమిటీని నియమించినట్లు ప్రకటించారు. గ్రామశాఖ అధ్యక్షునిగా గంధం రజినీకాంత్, ప్రధాన కార్యదర్శిగా కోరల్ల రాజబాపు, ఉపాధ్యక్షులుగా మంథన సాయి, కార్యదర్శిగా బోడ రామమూర్తి, కోశాధికారిగా నంది సదయ్య, అధికార ప్రతినిధిగా జనమ రవిసాగర్, ప్రచార కమిటీ కన్వీనర్‌గా కంబాల వంశీలను నియమిస్తున్నట్లు మహేష్ గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో కాటారం మండల అధ్యక్షులు వేమునూరు ప్రభాకర్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఒన్న వంశవర్ధన్ రావు, మాజీ సర్పంచ్ నవీన్ రావు, గద్దె సమ్మిరెడ్డి, కామిడి వెంకటరెడ్డి, తూటి నారాయణ, పిల్లమారి రమేష్, నంది శంకర్, మొగిలి రాజుకుమార్ యాదవ్, శనిగరం ముత్తయ్య, గంధం బాలరాజు, పిల్లమారి నరేష్, రమణారెడ్డి, నూకల సారయ్య, నంది శశి కుమార్, ఎల్లవేన మహేష్, బోడ రామూర్తి, సంతోషం దేవేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్‌ఆర్ జిల్లా అధ్యక్షులుగా సంపత్ రావు

మల్హర్‌రావు, నవంబర్ 5, ప్రభాతవార్త



మండలకేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన వీరమనేని సంపత్ రావు నేషనల్ హ్యూమన్ రైట్స్ (ఎన్‌హెచ్‌ఆర్) జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుగా నియామకం అయ్యారు. ఈ మేరకు ఎన్‌హెచ్‌ఆర్ జాతీయ అధ్యక్షులు డాక్టర్. కెఎస్ జ్యోతిశ్వర్ రెడ్డి బుధవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వీరమనేని సంపత్ రావు మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో జిల్లా బాధ్యతలు కట్టబెట్టిన జాతీయ అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. అవినీతి రహిత సమాజం కోసం, మానవ హక్కులను రక్షి ంచేందుకు, ప్రజలకు మానవ హక్కులపై అవగాహన కల్పించి చైతన్యం తీసుకురావడానికి నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

## తాడిచెర్ల పెద్దమ్మ గుడిలో అభిషేకం, దీపోత్సవం

మల్హర్‌రావు, నవంబర్ 5, ప్రభాతవార్త



మండలకేంద్రమైన తాడిచెర్ల పెద్దమ్మ గుడిలో ఆలయ కమిటీ చైర్మన్ ముద్రవేని సురేష్, ఆలయ అర్చకులు సంతోష్ ఆధ్వర్యంలో కార్తీక మాసం కార్తీక పౌర్ణమని పురస్కరించుకొని అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం, దీపోత్సవం కార్యక్రమం అంగరంగ



వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన తోట జనార్ధన్

కాటారం, నవంబర్ 5, ప్రభాతవార్త

కాటారం గ్రామ పంచాయతీ పరిధిలోని సబ్‌స్టేషన్ పల్లెకు చెందిన తైనేని కిష్టయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా వారి కుటుంబాన్ని బుధవారం కాటారం మాజీ ఎంపీటీసీ తోట జనార్ధన్ పరామర్శించి మృతుని ఆత్మశాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతిని తెలిపినట్లు ప్రకటించారు. అనంతరం ఆర్థిక సహాయం అందజేశారు. వారివెంట మానేం రాజబాపు, తోట బాపు, తోట సతీష్ తదితరులు ఉన్నారు.



## ఘనంగా కార్తికపౌర్ణమి వేడుకలు

ఖానాపురం, నవంబర్ 5, ప్రభాతవార్త



మండలంలోని అన్ని ఆలయాలలో శివునికి అత్యంత ప్రీతికరమైన కార్తికపౌర్ణమి వేడుకలను మండల ప్రజలు భక్తి శ్రద్ధలతో బుదవారం ఉదయం నిండి ఆలయాల్లో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మండలంలోని ధర్మరావుపేట గ్రామంలో గల శివరామ క్షేత్రంలో అర్చకులు శేఖరాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేఖ కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులందరు శివలింగానికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి ఆలయ ప్రాంతంలో దీపాలను వెలిగించారు. ఆలయ కమిటి చైర్మన్ మడిపెల్లి రాజేశ్వర్‌రావు భక్తులందరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. మండల కేంద్రంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో కార్తికపౌర్ణమిని పురస్కరించుకొని ఆలయంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాన్ని అర్చకులు పర్వతపునేని శివశాస్త్రి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం సాయంత్రం సమయాల్లో దేవాలయాల్లో లక్ష వత్తులతో కార్తికదీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## గొల్లకురుమల సమస్యలు పరిష్కరించడంలో విఫలం

**-జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్**

చెన్నారావుపేట, నవంబర్ 5, ప్రభాతవార్త



గొల్ల కురుమల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ గొర్రెలు మేకల పెంపకం దార్ల సంఘం(జిఎంపిఎస్) జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ అన్నారు. జిఎంపిఎస్ జిల్లా మూడవ మహాసభలు ఈనెల 9న నర్సంపేటలో జరుగుతున్న నేపథ్యంలో ఇందుకు సంబంధించిన కరపత్రాలను మండలంలోని జల్లి గ్రామంలో బుధవారం ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గొల్లకురుమల సమస్యల పరిష్కరంకై ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని అన్నారు. ఎన్నికల్లో గొల్లకురుమలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మహాసభ జయప్రదంకై గొల్లకురుమలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. జిల్లా కమిటీ సభ్యులు బోయిన నాగరాజు, జక్క రవి, కాసాని ఎర్రన్న, మల్లయ్య, కాసాని సుధాకర్, జక్క వెంకన్న, వడగండ్ల చిన్నరాజు, తోగరు కుమార్, రాజు కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి

**-యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశీరాజ్**

**-యువజన కాంగ్రెస్ కొర్లకుంట గ్రామ కమిటీ ఎన్నిక..**

**-గ్రామశాఖ అధ్యక్షునిగా తైనేని రామకృష్ణ**

మహాముత్తారం, నవంబర్ 5, ప్రభాతవార్త




మహాముత్తారం మండలంలోని కొర్లకుంట యువజన కాంగ్రెస్ గ్రామకమిటీని బుధవారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశిరాజ్ ఆధ్వర్యంలో మహాముత్తారం మండలం కొర్లకుంట గ్రామంలో నూతన యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుని ఎన్నుకోవడం జరిగింది. యూత్ కాంగ్రెస్ కొర్లకుంట గ్రామశాఖ అధ్యక్షునిగా తైనేని రామకృష్ణ, ఉపాధ్యక్షుడిగా భూఖ్య సంతోష్, ప్రధాన కార్యదర్శిగా ముక్కెర రజనీకాంత్, కార్యదర్శిగా మేడిపల్లి నరేష్, కోశాధికారిగా వాంకుడోత్ రాజేందర్, అధికార ప్రతినిధిగా బెల్లంకొండ రాకేష్, ప్రచార కమిటీ కన్వీనర్‌గా తైనేని సంపత్, గ్రామ సోషల్ మీడియాగా వెన్నంపల్లి విగ్నేష్‌ను. ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. పీసీసీ మెంబెర్ బెల్లంకొండ కిష్టయ్య, కొర్లకుంట మాజీ సర్పంచ్ ముక్కెర రామ్ నారాయణ గౌడ్, మండల ప్రచార కమిటీ కార్యదర్శి చాకినాల రాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు ఓదెల శ్రీను, బీసీసెల్ మండల ఉపాధ్యక్షుడు ముక్కెర రాజు, సీనియర్ నాయకులు బోల్లెట్ల వెంకటయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు మారుపాక రాజేంద్రప్రసాద్, రంగు భరత్, తైనేని సంతోష్, ముక్కర శశివర్ధన్, కోడపర్తి అరవింద్, వాంకుడోత్ రాజు, తైనేని కృష్ణస్వామి, బెల్లంకొండ జస్వంత్, ఆత్కూరి శంకర్, తైనేని రాజు, పెండర్ స్వామి, ముక్కెర వినయ్ పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన ప్రమాదం..!

**జ్వాలా తోరణం దాటుతున్న క్రమంలో ఘటన**

**ఆలయ ఈవోతో పాటు మరి కొంతమంది భక్తులకు స్వల్ప గాయాలు...!**



మహాదేవపూర్, నవంబర్ 5, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వరముక్తీశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసం సందర్భంగా కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని పౌర్ణమి రోజున ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ ప్రాంగణంలో జ్వాలతోరణం నిర్వహిం చారు. ఉత్సవ మూర్తులతో జ్వాలాతోరణం దాటుతున్న క్రమంలో ప్రమాదవశత్తు భక్తులు కింద పడ్డారు. ఈ ప్రమాదంలో దేవస్థానం ఈవో మహేష్ తో సహా ముగ్గురు భక్తులకు స్వల్ప గాయాలయ్యాయి.

# ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

### శైవ క్షేత్రాలు భక్తులతో కార్తీక శోభ నెలకొంది

### శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిట

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





జగిత్యాల జిల్లా కేంద్రంలోని పలు ఆలయాలు శ్రీ మార్కండేయ దేవాలయం, గుట్ట రాజేశ్వర స్వామి దేవాలయం, బ్రాహ్మణ విధి హరిహర ఆలయం, విశ్వేశ్వరాలయం, టవర్ ప్రాంతంలోని శివాలయం శ్రీ శ్రీనివాసాంజనేయ భవాని శంకర దేవాలయలలో కార్తీక పౌర్ణమి చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో స్వామి వాళ్లకు ప్రత్యేక పూజలు అభిషేకాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కార్తీక మాసం పర్వదినాన్ని పురస్కరించుకొని విశేష సంఖ్యలో బుధవారం ఉదయాత్ పూర్వం నుంచే భక్తులు, మహిళలు కుటుంబ సమేతంగా ఆలయంలోని స్వామి అమ్మవార్లను దర్శించుకొని మహాదేవునికి బిల్వపత్రాలు సమర్పించి, కార్తీక మాసం సందర్భంగా బ్రాహ్మణోత్తములకు దీప దానాలు, కూసుమాండధానాలు, సమర్పించారు. విశేష సంఖ్యలో భక్తులు ఆలయ సత్సంగ్ సభ్యులచే స్వామివార్ల నామస్మరణతో భజనలతో ఆలయమంతా స్వామి అమ్మవారి నామస్మరణతో ఆలయమంతా మార్మోగాయి. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందేసి ఆశీర్వాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో.ఎస్. సురేందర్, చైర్మన్ బాసెట్టి లవకుమార్, ఫౌండర్స్ గౌరిశెట్టి రామ్మూర్తి దేశాయ్, మరియు వారి సహోదరులు, మరియు మంచాల రాంగోపాల్, గౌరిశెట్టి రాజు, అర్చకులు రుద్రంగి గోపాలకృష్ణ శర్మ, అర్చకులు మేడిపల్లి రాజన్న శర్మ, శశాంక శర్మ,, భార్గవ శర్మ, ఆలయ సత్సంగ్ సభ్యులు, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, తదితరులు, అధిక సంఖ్యలో మాతలు, భక్తులు, పాల్గొన్నారు.

---

# వైభవంగా పంచ సహస్ర దీపాలంకరణ

### దీపాలతో నిండిన కోనేరు

ధర్మపురి,ప్రభాతవార్త



కార్తీక పౌర్ణమి పర్వదిన సందర్భంగా ధర్మపురి క్షేత్రంలోని బ్రహ్మ




పుష్కరిణి (కోనేరు)లో బుధవారం రాత్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో పంచ సహస్ర దీపాలంకరణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోనేరు మంటపం పైన స్వామివారి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందే కోనేరు మెట్ల పైన దీపాలను ఏర్పాటు చేయగా, దేవస్థానం అధికారులు, పాలకమండలి సభ్యులు దీపాలంకరణ కార్యక్రమాన్ని ప్రారంభించగానే, భక్తులు మెట్ల పైన దీపాలను వెలిగించారు. దీపాలన్ని వెలగగానే కోనేరు అంతా దీపాలతో వెలుగులు విరజమ్మింది. వేలాదిమంది భక్తులు తరలిరావడంతో కోనేరులో భక్తుల సుందడి కనిపించింది. భక్తులు మంటపం పైన ఉన్న స్వామివారిని దర్శించుకుని దీపాలంకరణ కార్యక్రమాన్ని తిలకించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక సీఐ రాం నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ధర్మపురి, గొల్లపెల్లి ఎస్ఐలు ఉదయ్ కుమార్,సాగర్ లు బందోబస్తు నిర్వహించారు ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, ఆలయ చైర్మన్ జక్కు రవీందర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, దేవస్థానం పాలక మండల సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

---

# అకాల వర్షాలతో నష్టపోయిన అన్నదాతలను ఆదుకోవాలి

### - ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన అన్నదాతలను ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మార్కెట్ యార్డులలో రోడ్ల వెంట తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు జరిపేలా చర్యలు చేపట్టాలి అని అన్నారు. మొంథా తుఫాన్, అకాల వర్షాల కారణంగా హుజురాబాద్ నియోజకవర్గం లోని రైతులందరూ కన్నీళ్ళ పర్యంతం అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గాలి మోటార్లలో తిరుగుతూ గాలి మాటలు మాట్లాడుతున్నాడే తప్ప ఇంత వరకు రైతులకు ఎలాంటి సాయం అందించకపోవడం దుర్మార్గం అని అన్నారు. అకాల వర్షాలతో అన్నదాతలు ఆగం అవుతుంటే ఆదుకోవాల్సిన ప్రభుత్వం, మంత్రులు పదవుల కోసం పాకులాడుతున్నారని అన్నారు. హుజురాబాద్ తో పాటు అనేక జిల్లాల్లో లక్షలాది ఎకరాలలో వరి, పత్తి, పంటచేలు నష్టం జరిగిన అధికారులు ఇప్పటి వరకు ఈ రైతుకు సాయం చేయకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని తనానికి నిదర్శనం అని అన్నారు. రైతుల గోస కాంగ్రెస్ ప్రభుత్వానికి తగులుతుందని, అన్నదాతలను ఆదుకోవడానికి ప్రభుత్వానికి మనసు రావడం లేదని మండిపడ్డారు. తక్షణసాయంగా వరికి ఎకరానికి రూ. 25,000 ప్రభుత్వం ప్రకటించి నష్టపోయిన రైతులందరిని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తడిసిన ధాన్యాలను, మార్కెట్ యార్డులలో ఉన్న ధాన్యాలను, రోడ్ల వెంట ఆరబోసుకున్న ధాన్యాలను ఎలాంటి కండిషన్లు లేకుండా ప్రభుత్వం వెంటనే కొనాలని రైతుల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ జిల్లాలో ఉన్న పరిస్థితులపై, అకాల వర్షాలతో తడుస్తున్న ధాన్యం రాశులను, జరిగిన పంట నష్టాన్ని సంబంధిత శాఖ అధికారులతో సర్వే జరిపించి రైతులకు న్యాయం చేయాలని, తక్షణ సహాయ చర్యలు వెంటనే అందించాలని ఆయన కోరారు. తడిసిన ధాన్యాలను, రైతులను ఇబ్బందుల పాలు చేయకుండా, ఎలాంటి నిబంధనలు పెట్టకుండా వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం, అధికారులపై ఉందని ఆయన అన్నారు.

---

# 7న శాతవాహన రెండవ స్నాతకోత్సవం

### వేడుకలకు హాజరుకానున్న గవర్నర్

కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:

కరీంనగర్ శాతవాహన యూని వర్సిటీ రెండవ స్నాతకోత్సవానికి



ముస్తాబవు తుంది.ఈ నెల 7న వేడుకలు యూనివర్సిటీలోని క్రీడా ప్రాం గణంలో జరుగనున్నాయి. స్నాతకోత్సవాన్నీ శుక్రవారం పండుగ వాతా వరణంలో నిర్వహించేందుకు వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ ఆధ్వ ర్యంలో ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి.ముఖ్యఅతిథిగా చాన్సలర్, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హాజరుకానున్నారు.హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ బీ.జే.రావుతో పాటు ప్రజాప్రతినిధులు,అధికారులు పాల్గొంటారు. స్నాతకోత్సవం ఏర్పాట్లతో పాటు వివిధ అంశాలపై శాతవాహన యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ మాటల్లో.... .గతంలో 2019లో ప్రథమ స్నాతకోత్సవం నిర్వహించడం జరిగింది.. మొత్తం129 మంది విద్యార్థులకు 161 బంగారు పతకాలు గవర్నర్ చేతుల మీదుగా అందుకోనున్నారు.వివిధ అంశాల్లో పరిశోధనలు పూర్తి చేసిన 25 మందికి పీహెచ్ డి పట్టాలు అందజేయనున్నారు. నవంబర్ 7న ఉదయం 9.30 గంటలలోపు స్నాతకోత్సవ ప్రాంగణంలో ఎవరికి కేటాయించిన సీట్లలో వారు కూర్చోవాలి..ఈ కార్యక్రమం ఉదయం 10:30 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 1:05 పూర్తవుతుంది.

#### విద్యార్థులకు మేలు జరుగుతుంది:

గవర్నర్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్న విద్యార్థులకు భవిష్యత్ లో మంచి అవకాశాలు ఉంటాయి.యూనివర్సిటీలో బయోమెట్రిక్ ద్వారా అటెండెన్స్ విధానం విద్యార్థులకు అమలు చేయడం జరుగుతుంది. నైపుణ్యతతో విద్యార్థులు పట్టాలు పొంది బయటకు వెళ్లాలనే ఉద్దేశ్యంతో బయోమెట్రిక్ అమలు చేస్తున్నాం.

#### అభివృద్ధి జరిగింది:

వైస్ చాన్సలర్ గా బాధ్యతలు చేపట్టిన సంవత్సర కాలంలోనే అభివృద్ధి



చేశాను.కొత్త కోర్సులు,పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో మెగా జాబ్ మేళా నిర్వహించాము.విదేశీ పర్యటన ద్వారా యూనివర్సిటీ అభివృద్ధి కోసం నిధులు తీసుకు రావడం జరిగింది... యూనివ ర్సిటీలో జరిగే రెండవ స్నాతకోత్స వాన్ని ప్రతి ఒక్కరు కలిసికట్టుగా విజయవంతం చెయ్యాలి.. యూనివర్సిటీ అభివృద్ధే లక్ష్యంగా పనిచే స్తున్నాను.వీలైతే 3వ స్నాతకోత్సవం నిర్వహిస్తాను.

---

# ఇస్కాన్ ఆలయంలో వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

### ❖ఇస్కాన్ హరే కృష్ణ ఆలయంలో

### శ్రీ గోవర్ధన్ పూజ మహోత్సవ జాతర

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని పెద్దాపూర్ గ్రామ శివారులోగల శ్రీ శ్రీ రాధా గోవర్ధన ధారి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం గోవర్ధన్ పూజ జాతర మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా 108 రకాల నైవేద్యాలతో గిరిగోవర్ధన పర్వతం రూపంలో అలంకరించి భగవంతుడికి సమర్పించారు.మహా ప్రసాదలను ఆలయానికి విచ్చేసిన ప్రతి ఒక్క భక్తులకు వితరణ చేశారు.కార్యక్రమంలో భాగంగా స్వామి వారికి అభిషేకం,గోపూజ, గిరి గోవర్ధన శీల అభిషేకం,హారతి,



ప్రత్యేక దివ్య దర్శనం నిర్వహించారు.రాధా కృష్ణ ల ప్రత్యేక అలంకరణతో భక్తులకు కనివిందు గా దర్శనం జరిగింది.ఇస్కాన్ నిర్వాహకులు శ్రీమాన్ నరహరి ప్రభుజీ కార్తీక దామోదర మాసం లో జరిగిన గిరి గోవర్ధన లీలా దామోదర లీలా గురించి ప్రవచనం ఇవ్వగా..హరినామా కీర్తనలతో భక్తులు పరవశించి పోయారు.ఈకార్యక్రమంలో వివిధ జిల్లాల నుండి వేలాది మంది భక్తులు పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# పోరాటాలు మాత్రమే దోపిడీ, పీడన,అణిచివేత ల నుండి ప్రజలను విముక్తి చేస్తాయి

## : జిల్లా అధ్యక్షులు కల్లెపు అడవయ్య.

**రాజాపేట, నవంబర్ 5, ప్రభాతవార్త** భారత దోపిడీ పాలక వర్గాలు అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక, బడా కార్పోరేట్, సామ్రాజ్యవాద అనుకూల విధానాలు,దోపిడీ, పిడన,అణిచివేత ల నుండి ప్రజలను మరిన్ని నక్సల్బరీ, శ్రీకాకుళం, గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాలు మాత్రమే విముక్తి చేస్తాయని అఖిల భారత రైతు.కూలీ సంఘం (ఏ ఐ కే ఎం ఎస్)యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య స్పష్టం చేశారు .బుధవారం రాజా పేట, సోమారం, లక్ష్మక్క పల్లి గ్రామాలలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో జరిగిన అమర వీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా రేగు శ్రీశైలం,బొమ్మకంటి శ్రీను,గిరిరాజు భిక్షపతి లు జండాలను ఎగురవేశారు.అనంతరం జరిగిన సభలో అడివయ్య మాట్లాడుతూ,గత అయిదు దశాబ్దాలకు పైగా దేశంలో కమ్యూనిస్టు విప్లవ కారులు భూమి, భుక్తీ విముక్తి కోసం ప్రాణాలకు తెగించి,అనేక త్యాగాలు చేస్తూ, రాజ్యం చే తీవ్ర చిత్ర హింసలకు గురయి, జైళ్లలో మగ్గుతూ అనేక అవరోధాలు,ప్రతికూల పరిస్థితులలో కూడా ప్రజలే ప్రాణంగా వీరోచితంగా పోరాడారని చారు మజుందార్, కానుసైన్యాల్ , కొల్లా వెంకయ్య, తరిమెల నాగిరెడ్డి,దేవులపల్లి వెంకటేశ్వరరావు, సత్యనారాయణ సింగ్, పొట్ల రామనర్సయ్య,చంద్ర పుల్లారెడ్డి,నీలం రామచంద్రయ్య, జంపాల చంద్రశేఖర ప్రసాద్ తదితర వేలాది మంది వీరులు రక్తం చిందించారని వీరి త్యాగాల పునాదులపై నిర్మించిన పోరాటాల వల్ల ప్రజలు




లక్షల ఎకరాల పంట భూములను స్వాధీనం చేసుకుని అనుభవిస్తున్నారని, నక్సల్బరీ, శ్రీకాకుళం, గోదావరి లోయ ప్రతిఘటన,తదితర పోరాటాలే అన్ని వర్గాల ప్రజల ఈతి బాధలను పరిష్కరిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ కే ఎం ఎస్ రాష్ట్ర అద్యక్షులు మామిడాల భిక్షపతి,సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్,డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, జిల్లా నాయకులు చిర బోయిన కొమురయ్య,మామిడాల బాల మల్లేష్, గుజ్జుల కిష్టారెడ్డి, ఎమ్మ బాలరాజు,దొంతి పుష్ప,దొంతి భిక్షపతి,దయ్యాల సిద్దులు,బొడ్డుల మహేందర్,యెర్రగోకుల రంజిత్,మేక ఉపేందర్,జూకంటి చంద్రయ్య,పుప్పాల మల్లయ్య, కోయ బాబు, బండి సిద్దులు,కోజిగా వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# శివాలయాలకు పోటెత్తిన భక్త జనం

మోటకొండూర్,నవంబర్ 05, ప్రభాత వార్త:



కార్తిక మాసం అత్యంత పవిత్రమైన పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని శివాలయాలన్నీ భక్త జనసందోహంతో కిటకిట లాడాయి తెల్లవారుజామున నుంచే మహిళలు ఆలయాలకు పెద్ద సంఖ్యలో భక్తులు శివనామస్మరణతో ఆలయాలు మారు మ్రోగాయి కార్తీక పౌర్ణమి వేడుకలు మండల కేంద్రంతో పాటు మండలంలోని చందపల్లి, చాడ, కాటపల్లి, మండల పరి ధిలోని వివిధ గ్రామాలలో బుధవారం ఉదయం నాలుగు గంటల నుండి మహిళలు ఇంటి ముందు తులసి గద్దెల వద్ద దీపాలు వెలిగించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. శివాలయాల్లో దీపం వెలిగించడం వల్ల పుణ్యం వస్తుందని భక్తులకు ప్రగాఢ విశ్వాసం భక్తులు ఉదయం నుంచి మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర దేవాలయంలో స్వామివారికి అభిషేకాలు నిర్వహించి.ప్రత్యేకంగా ఆలయ పరిస రాల్లో కార్తీక దీపాలను 365 వత్తు లతో కూడిన దీపాలను వెలిగించి స్వామివారికి సమర్పించారు. ఆలయంలో హారతులు అర్పించారు.దీనిలో భాగంగా శివనామ స్మరణతో మారుమోగిన ఆలయాలు, భక్తులు వెలిగించిన దీపాలకాంతులతో దేవాలయాలలో పండగ వాతావరణం నెలకొంది.

# జోనల్ క్రీడలకు సిద్ధమైన రాజపేట గురుకులం

### గురుకుల పదకొండవ జోనల్ స్థాయి క్రీడలకు ముస్తాబైన రాజాపేట 13 విద్యాసంస్థల నుండి 1105 క్రీడాకారులు హాజరు....



**రాజాపేట, నవంబర్ 5, ప్రభాతవార్త :** నేటి నుండి ప్రారంభమయ్యే జోనల్ స్థాయి క్రీడలకు రాజపేట గురుకులం ముస్తాబు కాగా 13 విద్యాసంస్థల నుండి 1105 మంది విద్యార్థులు తమ ప్రతిభను కనపరచనున్నారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో పదకొండవ జోనల్ స్థాయి క్రీడల(బాలుర)నిర్వహణకు సంబంధించిన సన్నాహక సమావేశం రాజాపేటలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల /కళాశాల లో నిర్వహించారు. ఇట్టి క్రీడలు 6వ, తేదీ నుండి 8వ, తేదీ వరకు జరుగుతాయి. ఈ క్రీడలకు రాజపేట గురుకుల పాఠశాల/ కళాశాల(బాలురు) వేదికగా ఎంపిక చేయబడింది. ఈ పోటీల్లో ఐదవ జోన్ యాదాద్రికి సంబంధించి 13 విద్యాసంస్థలోని 1105 మంది విద్యార్థులు, తొమ్మిది విభాగాలలో అనగా కబడ్డీ, వాలీబాల్,ఫుట్ బాల్, హ్యాండ్ బాల్,బాల్ బ్యాడ్మింటన్, టెన్నికైట్, ఖోఖో,క్యారమ్స్, చెస్, అథ్లెట్ క్రీడల నిర్వహణకు సంబంధించి వివిధ కమిటీలను ఏర్పాటు చేసి ఆ కమిటీ సభ్యులకు విధులను వివరించారు. .ఈ సమావేశంలో జోనల్ ఆఫీసర్ హెచ్.అరుణకుమారి,గురుకుల విద్యాలయ సంస్థ స్పోర్ట్స్ ఆఫీసర్



రుతుమణి,యాదాద్రి భువనగిరి జిల్లా డీసీఓ పి. సుధాకర్, జనగామ జిల్లా డి.సి.ఓ కె.శ్రీనివాస రావు,యాదాద్రి జోనల్ స్పోర్ట్స్ ఇంచార్జ్ జి.శ్రీనివాస్, జనగాం పి.డి ఎ.కిషన్,రాజాపేట పి.డి వై. వెంకటేశ్వర్లు,పి. ఈ. టి. శృతి,యాదాద్రి జిల్లా ప్రిన్సిపల్స్, రాజాపేట పాఠశాల/కళాశాల సిబ్బంది ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ క్రీడల నిర్వహణకు అవకాశం కల్పించిన తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి కృష్ణా ఆదిత్య కి, యాదాద్రి జోనల్ ఆఫీసర్ హెచ్.అరుణ కుమారి, డి సి ఓ పి.సుధాకర్ లు కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులకు వసతులు, పాటల కోసం క్రీడా మైదానాలను పూర్తిగా సంసిద్ధం చేసినట్లు నిర్వాహకులు చెప్పారు. మూడు రోజులపాటు ఆటల పండుగ : రాజపేట మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలలో 11వ జోనల్ స్థాయి క్రీడలు ఈనెల 06వ తేది నుండి 08వ తేది వరకు అండర్14, అండర్17,అండర్19 విభాగాల్లో నిర్వహించే 9 రకాల క్రీడా పోటీల్లో 13 పాఠశాలల నుండి 1106 మంది విద్యార్థులు పాల్గొంటారని జోనల్ ఆఫీసర్ అరుణ కుమారి,యాదాద్రి భువనగిరి డి సి ఓ రాజాపేట ప్రిన్సిపాల్ పి.సుధాకర్,క్రీడా సమన్వయకర్త జి.శ్రీనివాస్,పిడి వై.వెంకటేశ్వర్లు బృందం వివరించారు.

# ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు లోటస్ టెంపుల్ పుష్కర వార్షికోత్సవ ఆహ్వాన పత్రం అందజేత.



**యాదగిరిగుట్ట, నవంబర్ 5, ప్రభాతవార్త:** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ సమీపంలో ఉన్న శ్రీ మణిదీపేశ్వరి విశ్వ జనని పరాశక్తి పీఠం లోటస్ టెంపుల్ 12వ, వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు పాలకవర్గం అందజేసి సత్కరించారు. ఈనెల 12వ, తేదీ నుండి 14వ, తేదీ వరకు మూడు రోజుల పాటు పుష్కర వార్షికోత్సవ వేడుకలు జరుగుతాయని పూజల్లో దంపతులు పాల్గొనాలని కోరగా, తప్పకుండా పూజల్లో పాల్గొంటానని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలిపారు. లోటస్ టెంపుల్ శాశ్వత గౌరవాధ్యక్షులు పొద్దుటూరి నరసింహారావు, ఆధ్వర్యంలో వైదిక నిర్వహణ పాలకుర్తి సుధాకర గౌతమ శర్మ, గౌరీభట్ల శంకర శర్మలు నిర్వహించ నున్నట్లు చెప్పారు. అధ్యక్షులు బెజగం వెంకట నరసయ్య, కార్య నిర్వహాక అధ్యక్షులు పొద్దుటూరి రాజేశ్వరరావు, ఉపాధ్యక్షులు బెజగం శివకుమార్, ప్రధాన కార్యదర్శి ఉప్పల రమేష్, కోశాధికారి బచ్చు చండేశ్వర్, కార్యదర్శి ఇమ్మడి శ్రీనివాసులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# స్వామీవారికి ట్రాక్టర్, ట్రాలీ విరాళం.

**యాదగిరిగుట్ట, నవంబర్ 05,ప్రభాతవార్త:** యాదగిరి లక్ష్మి నర్సింహ స్వామికి జాన్ డీర్ డీలర్స్ ఆధ్వర్యంలో రూ. 11,50,000.విలువగల ట్రాక్టర్, ట్రాలీని దేవస్థానం ఇంచార్జ్ ఈ ఓ రవి నాయక్ కు అందజేశారు. జాన్ డీర్ డీలర్స్ వారు 1,50,000 ట్రాక్టర్లు అమ్మిన సందర్భంగా స్వామి వారికి ఈ విరాళము అందచేస్తున్నాము అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీలర్స్ పి. సత్యశేఖర్, రాజు, గోపాలరెడ్డి, సుదర్శనరెడ్డి, రాజేష్ యాదవ్, ఆన్సన్, రాజేశం, ఇండియా సేల్స్ ఏరియా మేనేజర్ కైల్లాష్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు.

రాజాపేట, నవంబర్ 5, ప్రభాతవార్త

యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు ఊట్కూర్ అశోక్ గౌడ్ జన్మదిన సందర్భంగా బుధవారం రాజపేట శివాలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చర్మలపల్లి లక్ష్మణ్, కాసోజు సంపత్, బిర్రు సురేష్, చిగుళ్ల బీరయ, ఎక్కల దేవి శ్రీహరి, కొన్ని విజయ్, కోయ ఉపేందర్, చింతం వేణు, జన్న సిద్ధులు, కాజా తదితరులు పాల్గొన్నారు.



# హరీష్ రావును పరామర్శించిన రాజపేట నాయకులు

రాజాపేట, నవంబర్ 5, ప్రభాతవార్త :




రాజపేట మండల టిఆర్ఎస్ నాయకులు బుధవారం మాజీ మంత్రి హరీష్ రావు ను పరామర్శించారు. అతని తండ్రి చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ సంధిల భాస్కర్ గౌడ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, జలసాధన సమితి కన్వీనర్ ఎర్రకోకుల జస్వంత్ తదితరులున్నారు.

# సపాయి కార్మికుడి ఆత్మహత్యాయత్నం..?

## పంచాయతీ కార్యదర్శి పై చర్య తీసుకోవాలి





సిపిఎం మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి.

**గోవిందరావుపేట, ప్రభాతవార్త** గోవిందరావుపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ సపాయి కార్మికుడి పై పంచాయతీ కార్యదర్శి వేధింపులు తాలలేక చిలక వెంకన్న గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారని బాధ్యుడైన కార్యదర్శి దేగల శంకర్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సిపిఎం గోవిందరావుపేట మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి డిమాండ్ చేశారు, బుధవారం సిపిఎం మండల కార్యదర్శి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా వెంకన్నను పంచాయతీ కార్యదర్శి వైదిలింపులకు గురిచేసినట్లు మరణ వాంగ్మూలం ఓ చిట్టి పై రాయడం జరిగిందని తెలిపారు, వెంకన్న గడ్డి మందు తాగ డా న్నిగమనించిన కార్మికులు తోటి కార్మికులు వైద్య చికిత్స నిమిత్తంములుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజిఎంకు తరలించినట్లు మల్లారెడ్డి తెలిపారు, ఈ విషయమై ఉన్నతాధికారులు విచారణ జరిపి కార్యదర్శి పై చర్య తీసుకోవాలని మల్లారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు, ములుగువాంగ్మూలం పాల్పడ్డ పంచాయతీ పాలలేకకార్యదర్శి శంకర్ పై కఠన చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ గోవిందరావుపేట మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం పత్రిక విలేకరులతో మాట్లాడుతూ



గోవిందరావుపేట గ్రామపంచాయతీ లో స్వీపర్గా పర్మినెంట్ ఉద్యోగిగా చిలక వెంకన్న పనిచేస్తున్నాడని తెలిపారు. గత కొద్దిరోజులుగా పంచాయతీ కార్యదర్శి శంకర్ డబ్బుల కోసం వేధింపులకు గురి చేసినట్లు మరణ వాంగ్మూలంలో తెలిపారని ఆయన అన్నారు. అతని వేధపులు తట్టుకోలేక వెంకన్న బుధవారం ఉదయం గడ్డి మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్ళగా ములుగు ప్రభుత్వ ఆసుపత్రికి తోటి కార్మికులు మరియు కుటుంబ సభ్యులు తరలించారని ఆయన తెలిపారు. అక్కడ ప్రాథమిక వైద్యం అందించగా నుండి వరంగల్ ఎంజిఎంకు స్థానిక ములుగు వైద్యులు పంపించినట్లు తెలిపారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకొని పూర్తిస్థాయిలో విచారణ జరిపి స్థానిక పంచాయతీ కార్యదర్శి చర్యలు తీసుకోవాలని మల్లారెడ్డి డిమాండ్ చేశారు.

# దేదీప్యమానంగా రామప్పలో కార్తీక పౌర్ణమి శోభ

### కార్తీక దీపాలతో నిండిన దేవాలయ ప్రాంగణం



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** కార్తీక పౌర్ణమి సందర్భంగా పాలంపేట గ్రామంలో గల ప్రముఖ శైవ క్షేత్రం రామప్ప దేవాలయానికి వేలాదిగా భక్తులు తరలివచ్చారు ఉదయం ఐదు గంటల నుండే దేవాలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు పూజారులు హరీష్ శర్మ, ఉమాశంకర్ లు శ్రీ రామలింగేశ్వర స్వామికి వేదమంత్రాలతో అభిషేకములు అర్చనలు ప్రత్యేక పూజలు చేసి భక్తులకు కనువిందు చేశారు. శంభో శంకర హర హర మహాదేవ అంటూ భక్తులు శివనామ స్మరణలతో దేవాలయం మారు మ్రోగింది. శ్రీ రామలింగేశ్వర స్వామి వారికి భక్తులు తీసుకువచ్చిన పంచామృతములతో పూలు పండ్లు వివిధ రకాలైన పూజా ద్రవ్యములతో పూజలు చేసి పూజారులు శివలింగాన్ని కనువిందు చేసేలా అలంకరించారు. దేదీప్యమానంగా వెలుగొందిన శ్రీ రామలింగేశ్వర స్వామిని తనివి తీరా చూసిన భక్తులు పులకరించిపోయారు



# వార్తకు స్పందన

## పౌరసరఫరాల జిల్లా యంత్రాంగం.

గోవిందరావుపేట ప్రభాతవార్త.



జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఆదేశాల మేరకు,మండలంలో ఆహార భద్రత కూపన్ల దందా అన్న శీర్షికన ఈనెల మంగళవారం నాలుగో తేదీన వార్త పత్రిక లో ప్రచురించగా జిల్లా పౌరసరఫరాల అధికారులు వెంటనే స్పందించారు. ములుగు జిల్లా డి.టి.సి.ఎస్.లు రామ్ చందర్, విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలో ఉన్న రేషన్ షాపులను పూర్తిస్థాయిలో తనిఖీ నిర్వహించారు. పసర రాంపూర్ లో ఉన్న రేషన్ షాప్ ని తనిఖీ నిర్వహించే సమయంలో వార్త ప్రతినిధితో తనిఖీని ఉద్దేశించి అధికారులు మాట్లాడారు.రేషన్ షాపులలో ఆహార భద్రత కూపన్లు ఇచ్చినటువంటి రేషన్ షాపులలో, పూర్తిస్థాయిలో తనిఖీ నిర్వహిస్తున్నామని అన్నారు. రేషన్ షాప్ డీలర్లు తనిఖీల్లో భాగంగా కూపన్లు ఆధారాలు దొరుకుతే ఆ రేషన్ షాప్ ని సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. ఆహార భద్రత కూపన్లు మండలానికి ఎక్కడ నుంచి వచ్చాయి. ఎవరి ద్వారా ఈ మండలానికి వచ్చాయి. విచారణ చేపడుతున్నామని పౌరసరపరాల అధికారులు రామచందర్, విజయ్ కుమార్ తెలిపారు.

# మండలంలో ఘనంగా కార్తీక పౌర్ణమి పూజలు

**గోవిందరావుపేట, ప్రభాతవార్త** మండలంలో కార్తీక పౌర్ణమి పూజలు స్థానిక భక్తాదులు ఘనంగా నిర్వహించారు. ఆలయాలలో బుధవారం భక్తాదులు ఆలయాలకు తరలివచ్చి విశేషంగా పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని గోవిందరాజుల గుడి, శివ నాగేంద్ర స్వామి, చల్వాయి, ప్రాజెక్ట్ నగర్ గ్రామాలలో ఉన్న శివ ఆలయాల వద్ద, ఉసిరి,మారేడు చెట్ల కింద, చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తాదులు అధిక సంఖ్యలో తరలివచ్చి పిండి నైవేద్యాలతో దీపాలు వెలిగించి శివనామ స్మరణలతో మారుమోగించారు. శివనామ మంత్రాలతో వేద పండితులు అభిషేకాలు నిర్వహించి భక్తాదులను ఆశీర్వచనం చేశారు. కొబ్బరికాయలు కర్పూర హారతులు, స్వామి వారికి మొక్కలు తీర్చుకున్నారు. ఆలయ నిర్వాహకులు భక్తాదులకు ప్రసాదాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయానికి కార్తీక శోభ

### పోటెత్తిన భక్తజనం

### ప్రత్యేక అలంకరణలో స్వామివారి దర్శనం



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం నవంబర్ 5:** మండల కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం భక్తజనం పోటెత్తారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆనంద్ శర్మ బృందం మణికంఠ స్వామికి మరియు శివునికి పంచామృతాలతో విశేష పూజా ద్రవ్యాలతో అభిషేకాలు, అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతనంగా నిర్మించినటువంటి శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయం కావడంతో ఆనందోత్సవాలతో ప్రప్రథమంగా సుమారు వందమందిమంది స్వాములు మాలాధారణ దీక్షలు తీసుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారి నామస్మరణ, శరణు ఘోషతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. ప్రత్యేక అలంకరణలో స్వామివారు భక్తులకు దర్శనం ఇచ్చారు.అనంతరం అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మాల ధారణ ధరించే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బొలుసాని గౌరీ శంకర్ ఉపాధ్యక్షులు అల్లి శ్రీనివాస్ కోశాధికారి పర్వతాల లాలయ్య ప్రధాన కార్యదర్శి బోడ సత్యం ఆలయ కమిటీ సభ్యులు గురుస్వాములు మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి: శ్రీనివాసరెడ్డి.

మంగపేట నవంబర్ 5, ప్రభాత వార్త.



ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం అమ్ముకోవాలని ప్రైవేట్ వ్యారులకు అమ్మి మోసపోవద్దని సెంటర్ నిర్వాహకులు అన్నపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగపేట మండలంలోని కమలాపురం గ్రామ లో బుధవారం ధాన్యం కొనుగోలు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఎ గ్రేడ్ ధాన్యానికి రూపాయలు 2389, గ్రేడ్ సీ ధాన్యానికి రూపాయలు2369, మద్దతు ధర .పొందాలన్నారు. మండలంలోని కమలాపురంలో ఎంసీఎస్ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు .ఆరుగాలం కష్టపడి వరి పండించిన రైతులను అకాల వర్షాలు నష్టం కలిగిస్తున్నాయని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబోసిన వరి ధాన్యంను అకాల వర్షాల బారి నుంచి కాపాడుకోవడానికి నిర్వాహకులు, రైతులకు టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రైతులు పాటిబండ్ల హనుమంతరావు, పంజాల శేఖర్, ఎల్లంకి రాజేష్, గంగుల శ్రీనివాస్,గూడెల్లి సత్యం, గడ్డం రమేష్, విరగని సాంబయ్య, చిలకపాటి బలరాం, పంజాల సత్యం, డీజే.రాజేష్, సుధాకర్, ఒరుగంటి పిచ్చయ్య, పోపూరి వెంకటేశ్వరరావు, గొట్టాల కుమారస్వామి, వీరగాని సత్యం, మేడిద నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# హలో దళిత చలో ఢిల్లీ

### నవంబర్ 20న ఢిల్లీలో మహాధర్నా

*నవంబర్ 5, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*




భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి పై జరిగిన దాడిని ఖండిస్తూ దాడికి పాల్పడి సనాతన మనువాది రాకేష్ కిషోర్ ని కఠినంగా శిక్షి ంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నవంబర్ 20న జరగబోయే హలో దళిత చలో ఢిల్లీ మహాధర్నను జయప్రదం చేయాలని మాదిగ రాజకీయ పోరాట సమితి తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు చిట్టుపాక ప్రభాకర్ మాదిగ అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు బొక్కల వెంకటస్వామి మాదిగ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కేంద్రం నందు ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన ప్రెస్ మీట్ కు ముఖ్యఅతిథిగా మాదిగ రాజకీయ పోరాట సమితి తెలంగాణ ఎం ఆర్ పి ఎస్. తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు చిట్టుపాక ప్రభాకర్ మాదిగ హాజరై మాట్లాడుతూ గవాయి పై జరిగిన దాడిని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇట్టి విషయంపై ఒక ట్విట్వర్ ద్వారానే స్పందించారు. కానీ విచారణ జరపలేదు, కావున రాజ్యాంగ విలువలను కాపాడాలని మహాధర్న కు పిలుపునిచ్చారు. చట్టాలు అమలు చేసే సుప్రీంకోర్టులోనే సుప్రీంకోర్టు న్యాయమూర్తి గవాయి పై దాడి జరగడం అమానుషం అని అన్నారు ప్రధానమంత్రి మోడీకి రాజ్యాంగంపై చట్టాలపై చిత్తశుద్ధి ఉంటే తక్షణమే దాడి చేసిన వారిని అరెస్టు చేసి చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. లేనిపక్షంలో దళిత వ్యతిరేకంగా భావించవలసి వస్తుందని అన్నారు. రాబోయే కాలంలో జరిగే దళిత ఉద్యమాలకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించవలసి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేరిపోతుల విల్సన్ మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలువేరు ఆశీర్వాదం మాదిగ, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ ఎడ్ల ఉపేంద్ర మాదిగ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎడ్ల సమ్మయ్య మాదిగ, వరంగల్ జిల్లా అధ్యక్షులు దాసరపు సారన్న మాదిగ, జనగాం జిల్లా అధ్యక్షులు హనుమకొండ జిల్లా అధ్యక్షులు మైపాల్ మాదిగ, భూపాల్ మాదిగ సీనియర్ నాయకులు సింగారపు చిరంజీవి మాదిగ, పెండ్యాల స్వరాజ్, గీసుకొండ మండల అధ్యక్షులు తక్కలపల్లి రాజశేఖర్ మాదిగ, కమలాపూర్ మండల అధ్యక్షులు కుమ్మరి నాగేశ్వరరావు మాదిగ, కొమురయ్య, అంబాల ఆనందం, పెండ్యాల శిరీష, కోట శ్యామ్

# ఇంటింటి ప్రచారంలో నాయిని, కావ్య, నవీన్ యాదవ్

*నవంబర్ 5, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*



:జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా బుధవారం బోరబండ డివిజన్ పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, ఉప ఎన్నికల ఇంచార్జ్‌గా వ్యవహరిస్తున్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటిని సందర్శన చేస్తూ ప్రజలతో మమేకమై, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పథకాలను వివరించారు. నవంబర్ 11వ తేదీన జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ "హస్తం" గుర్తుకు ప్రజలు ఐక్యంగా ఓటు వేసి శ్రీ నవీన్ యాదవ్ ని ఘన విజయం సాధింపజేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ జనహితమే మా ధ్యేయం. ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ పతాకం ఎగరనుంది. అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే హస్తం గుర్తుకు ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరద బాధిత ప్రాంతాలకు సిపిఎం హనుమకొండ పశ్చిమ మండల కమిటీ పర్యటన

*నవంబర్ 5, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:హనుమకొండ ప్రాంతంలో వరద బాధిత ప్రాంతాలకు సిపిఎం హనుమకొండ పశ్చిమ మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు ఎల్ దీపా నాయకత్వంలో పర్యటన జరిగింది. ఈ పర్యటన సందర్భంగా బృందం నాయకులు సిపిఎం మండల కార్యదర్శి వి. వీరన్న మాట్లాడుతూ ప్రారంభ సభలో సమ్మయ్య నగర్, గాంధీనగర్, తులసి బార్, చర్చి, గోపాల్పూర్ చెరువు మత్తడి, జవర్ కాలనీ, రేణుక ఎల్లమ్మ కాలనీ, సిపిఎం గోపాల్పూర్ కాలనీ, దళితవాడ సిపిఎం ఇంజనీరింగ్ కాలనీ ప్రాంతాలలో పర్యటన ముగింపు సభ జరిగింది.. యుద్ధ ప్రాతిపదికన అన్ని డివిజన్లో పనులు జరిగే విధంగా అధికార యంత్రము అప్రమత్తంతో పనిచేయాలని, కోట్లాది రూపాయల ప్రజల ఆస్తులు కొట్టుకుపోయిన సర్వే చేసే బృందాలు కొన్ని ప్రాంతాల్లో సర్వే చేయట్లేదని



అన్నారు. గోపాల్పూర్ గుడిసెల్ని చూసే నాధుడు లేదని అన్నారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లిన మొండిగా వ్యవహరిస్తున్నారు, దీనికి నిరసనగా ప్రజల్ని ధైర్యం చెబుతూ అన్ని ప్రాంతాలు తిరుగుతూ పోరాటమే మార్గము, ఈ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాడుదాం అని ఈ ర్యాలీ ఈ పర్యటన జరిగింది అని అన్నారు. ఈ పర్యటనలో సిపిఎం మండల కమిటీ నాయకులు కే. రవీందర్, వి. రాజు, కడియాల ప్రసాద్, రమేష్, లతా, అనిత రాధిక, సాంబన్న, సమ్మయ్య, లాలు, ప్రభాకర్, రవి నాయక్, సబిత, పావని తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ నివాస గృహాల మధ్య పారిశుద్ధ కార్యక్రమం

*నవంబర్ 5 కాజీపేట మండల్(ప్రభాతవార్త)*



44వ డివిజన్ ఇందిరమ్మ కాలనీలో మున్సిపల్ సిబ్బంది చేత స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ నివాస గృహాల మధ్య ఉన్నటువంటి పిచ్చి మొక్కల తొలగింపు, మురుగు కాలువల శుభ్రం, తడి, పొడి చెత్త సేకరించి లిఫ్ట్ చేయడం మొదలగు కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడ ఎసారంపల్లి. శ్రీనివాసరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కార్పొరేటర్, రాజారపు స్వామి 44వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ గ్రామ అధ్యక్షుడు సిలువేరు కరుణాకర్ కాంగ్రెస్ నాయకులు మట్టెడ నరేష్, కొంకటి వెంకటయ్య గౌడ్, గూడెల్లి ఉపేందర్, ఆరూరి అరుణ్, జి డబ్ల్యూ ఎం సి శానిటరీ ఇన్స్పెక్టర్, రవీందర్ సానిటరీ జవాన్, శ్యాంసుందర్ మలేరియా సిబ్బంది జి. డబ్ల్యూ. ఎం. సీ ప్లాస్టిక్ టీమ్ సభ్యుడు, చిట్యాల. సంపత్, పాల్గొన్నారు

# విద్యార్థి వ్యతిరేక విధానాలపై ఉద్యమిద్దాం

### పి డి ఎస్ యు మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎలకంటి రాజేందర్

*నవంబర్ 5, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*




:బుధవారం పి డి ఎస్ యూ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో పిడిఎస్యు నిర్మాత జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ 50వ వర్ధంతి సభను హన్మకొండ , భీమారం లో, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గుర్రం అజయ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికిముఖ్య వక్తగా విచ్చేసిన న పి డి ఎస్ యు మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎలకంటి రాజేందర్ మాట్లాడుతూ దేశంలో అనేక విద్యా వ్యతిరేక విధానాలు ముందుకు వస్తున్నాయని, యుజిసి నూతన విధానాలు వలన యూనివర్సిటీలు స్వయం ప్రతిపత్తిని కోల్పోతున్నాయని, విసిగా వ్యాపార వ్యక్తులు కూడా ఉండవచ్చు అనే అంశం యూనివర్సిటీలను వ్యాపార కేంద్రంగా మార్చేలా ఉన్నాయని, అంతేగాక యూనివర్సిటీలలో కార్పొరేట్ పెట్టుబడిదారులు రాజకీయ నాయకులు ప్రవేశిస్తున్నారని అన్నారు. నూతన విద్యా విధానం2020 కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చి విద్యార్థి పాఠ్య పుస్తకాలలో మతపరమైన , అంశాలను ప్రవేశపెడుతున్నదని ఈరోజు బెనారస్ లాంటి యూనివర్సిటీలలో జ్యోతిష్యము, కర్మ సిద్ధాంతాన్ని, భూత వైద్యము ప్రవేశపెడుతుందని అన్నారు. పి డి ఎస్ యూ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మద్రి మహేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ సర్కార్ పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే కుట్రను చేస్తున్నారని, అందులో భాగంగానే బడ్జెట్లో విద్యారంగానికి తక్కువ శాతం కేటాయిస్తున్నారని, అంతే కాకుండా విద్యార్థులకు స్కాలర్షిప్, ఫీజు రీఎంబర్స్మెంట్ విడుదల చేయకుండా అనేకమైన ఇబ్బందులు పెడుతున్నారని, ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలు రాష్ట్రంలో 18 వేల పైచినుకు మూతపడ్డాయని అన్నారు. కనీసం కరెంట్ లేని స్కూల్స్ కూడా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయని, కూర్చోవడానికి బెంచ్ లు కూడా లేవని, పాఠ్యాంశాలు బోధించడానికి టీచర్స్ కూడా కరువయ్యారని, పాఠశాలలో మరుగుదొడ్లు లేవని, తక్షణమే రేవంత్ సర్కార్ మేల్కొని 8500 కోట్ల పెండింగ్ స్కాలర్షిప్ ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, ప్రతి యూనివర్సిటీల అభివృద్ధికికనీసం 500 కోట్లు అయినా కేటాయించాలని, మూతబడిన స్కూళ్లను తక్షణమే రీ ఓపెన్ చేయాలని, ప్రవేట్ కార్పొరేట్ ఫీజ్ దోపిడీలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నాయకులు అంకిత, పవని, సన్నీ, రమణ, రాజు, వేంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కనుల పండువగా కార్తీక పౌర్ణమిభక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

### వైభవంగా తులసీ పూజలు.. సత్యనారాయణ వ్రతాలు

*పరకాల నవంబర్ 5 (ప్రభాత వార్త)*

కార్తీక పౌర్ణమి సందర్భంగా పరకాల డివిజన్ లోని శివాలయాలు, పుణ్యక్షేత్రాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. కార్తీక పౌర్ణమి సందర్భంగా బుదవారం తెల్లవారుజాము నుంచే భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల్లో కార్తీక దీపాలు వెలిగించారు. ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాలకు కార్తీక శోభ కార్తీక పౌర్ణమి మాసంలో వచ్చే పౌర్ణమిని హిందువులకు పరమ పవిత్రమైన రోజు. ఇది మహాశివరాత్రితో సమానమైన పుణ్యదినం. కార్తీక పౌర్ణమి అటు శివునికి.. ఇటు విష్ణుమూర్తికి కూడా ప్రియమైన రోజు కావడంతో కార్తీకదీపం వెలిగిస్తే మనం తెలీక చేసే పాపాలన్నీ హరించుకుపోతాయి అన్ని పురాణాలు చెబుతున్నాయి. కార్తీక మాసం అనగానే ముందుగానే చెప్పుకునేది దీపోత్సవం. ఈ మాసంలో భక్తులు దీపాలను వెలిగించడం అతి పవిత్రంగా భావిస్తారు. కార్తీక పౌర్ణమి వేడుకలు బుదవారం డివిజన్ వ్యాప్తంగా నేత్రపర్వంగా జరిగాయి. ఆలయాలన్ని భక్తజనంతో కిక్కిరిసి కనిపించాయి. ఆలయాలన్నీ శివనామస్మరణతో మార్మోగాయి. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని భక్తులు, కుటుంబ సభ్యులతో కలిసి కార్తీక దీపాలను ఉంచి నదిలో వదిలి భక్తిప్రవత్తులతో వెలిగించారు.

### జ్వాలాతోరణం..

.భవాని కుంకుమేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా జ్వాలాతోరణం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ముందుగా స్వామి, అమ్మవార్లను పల్లకిలో ఆశీనులనుజేసి మంగళవాయిద్యాల నడుమ ఆలయం ముందుభాగాన ఏర్పాటు చేసిన జ్వాలాతోరణం వద్దకు తోడ్కొని వచ్చి పూజా దికాలు నిర్వహించి, జ్వా లాతోరణాన్ని ప్రజ్వలింపచేశారు. ఈ జ్వాలాతోర ణ భస్మాన్ని నుదుటన ధరించడం వలన ఆరోగ్యం, ఆయుష్షు, ఐశ్వర్యం కలుగుతాయని భక్తుల విశ్వాసం.



# దేదీప్యమానం కోట గుళ్ళ దీపోత్సవం..

**శివ నామస్మరణతో మార్మోగిన గణపేశ్వరాలయం**

**ఉదయం నుండి కొనసాగిన భక్తుల రద్దీ..**

**స్వామి వారికి పంచామృతాలతో రుద్రాభిషేకం..**

**ఉసిరి మామిడి చెట్ల వద్ద దీపాలు వెలిగించిన మహిళలు**

**భక్తులతో కిక్కిరిసిన ఆలయం**

**పలువురు ప్రముఖుల ప్రత్యేక పూజలు**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



కార్తీక పౌర్ణమి పర్వదినాన దీపోత్సవంతో కోట గుళ్ళు దేదీప్యమానంగా భక్తులకు దర్శమిచ్చాయి. గణపేశ్వరాలయం కోట గుళ్ళు వేయి వెలుగుల కాంతులతో భక్తుల్లో భక్తి భావం నింపాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలకేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయంలో కార్తీక పౌర్ణమి దీపోత్సవం సందర్భంగా ఉదయం అర్చకులు గంగాధర్ , జూలపల్లి నాగరాజు లు మొదట గణపతి పూజ నిర్వహించారు. తెల్లవారుజామున కార్తిక దీపాలను వెలిగించి పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తుల ధరలు వచ్చి స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవాన్ని పురస్కరించుకొని 21వేల దీపాలను వెలిగించారు. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆలయం ప్రాంగణంలో దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ ఆవరణలోని ఉసిరి, మేడి, జమ్మి, మారేడు వృక్షాల వద్ద దీపాలు వెలిగించి ప్రసాదాలు సమర్పించారు. సాయంకాల సమయంలో 6 గంటలకు ఆలయంలో ఏర్పాటుచేసిన 21 వేల దీపాల ను వెలిగించి పాఠశాలల విద్యార్థినీలు, మహిళల సహకారంతో దీపోత్సవ కార్యక్రమాన్ని పరిరక్షణ కమిటీ సభ్యులు ప్రారంభించారు. ఆలయంలో ఏర్పాటు చేసిన 21 వేలదీపాలు వెలిగించడంతో ఆలయ ప్రాంగణం మొత్తం దీపాల కాంతులతో విరాజిల్లింది.

**ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రముఖులు.**

గణపేశ్వరాలయం కోటగుళ్లలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులు, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టు వస్త్రాలు సమర్పించారు అనంతరం మహిళలకు వాయినాలు సమర్పించారు. భూపాలపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్ గౌడ్ ఎస్ఐ రేఖ అశోక్ లు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. . దీపోత్సవ కార్యక్రమం సుమారు 5 గంటల పాటు కొనసాగింది.

## ఘనంగా ఏఐటీయూసీ 106వ దినోత్సవ వేడుకలు

నర్సంపేట, నవంబర్ 5, ప్రభాతవార్త



ఏఐటియుసి 106వ దినోత్సవ వేడుకలను పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో కార్మికుల సమక్షంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్ పాల్గొని ఎర్రజెండా ఏఐటియుసి జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ 1920 సంవత్సరంలో బ్రిటిష్ దోపిడి పరిపాలనలో నలిగిపోతున్న భారతీయుల కోసం రక్తాలు దారపోస్తూ బొంబాయి నగరంలో ఎదురు పోరాటంలో ప్రతి అడుగు ముందు వేస్తూ లాల రఘుపతిరాయ్ నెహ్రూ లాంటి ఎందరో మహనీయుల కృషి ఫలితంగా అవతరించింది ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్(ఏఐటీయుసీ) సంఘం అని వివరిస్తూ కార్మికుల ప్రతి సమస్యకు తీర్పుగా ఉంటా అని అన్నారు. హమాలి కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి అని పిలుపునిస్తూ కార్మికుడికి కనీస వేతనం కల్పిస్తూ ప్రమాదంలో మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి 10 లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలి కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. ఆర్టీసీ కార్మికులకు రావలసిన బకాయిలు వెంటనే చెల్లించాలి ఆటో కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన మాట నెలకు 12 వేల రూపాయలు ఇచ్చి కార్మికుడి శ్రమకు తగ్గ వేతనం చెల్లిస్తూ సంక్షేమ పథకాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అక్క పెల్లి రమేష్, సిహెచ్ పాణి బిక్షపతి, గొర్రె కుమారస్వామి, జనార్ధన్, జి రమేష్, పీ.కట్టయ్య పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు

నల్లబెల్లి, నవంబర్ 5, ప్రభాతవార్త



కార్తిక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో బుధవారం సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాల కార్యక్రమాన్ని ఆలయ ధర్మకర్త అర్చకులు కొండ కృష్ణస్వామి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులే కాక మండలంలోని పలు గ్రామాల భక్తులు సత్యనారాయణస్వామి వ్రత వాడుకల్లో పాల్గొని సీతారామచంద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ అర్చకులు ప్రసాద వితరణ చేపట్టారు. దీంతో దేవాలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడి శ్రీరామనామస్మరణతో మార్మోగింది.

## ఉప్పరపల్లిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

చెన్నారావుపేట, నవంబర్ 5, ప్రభాతవార్త



మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో సిసి రోడ్ నిర్మాణ పనులు బుధవారం ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహకారంతో 20 లక్షల రూపాయలతో ఎస్సి సబ్ ప్లాన్ క్రింద మంజూరు అయిన సీసీ రోడ్ల నిర్మాణాన్ని కాంగ్రెస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు గోపాల్ నాయక్ స్థానిక కాంగ్రెస్ నాయకుల తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుండి గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తోందని ఆయన అన్నారు. గత ప్రభుత్వం నిరక్ష్యం వలన గ్రామాల్లో అభి వృద్ధి కుంటు పడిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అద్యక్షుడు వట్టే తిరుపతి రెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబోయిన రమేష్‌యాదవ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు, కంది నారాయణ రెడ్డి, యువ నాయకులు వట్టే శ్రీనివాస్ రెడ్డి, కాసాని బాబు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా కార్తీకపౌర్ణమి వేడుకలు

**-భక్తులను అలరించిన ఆకాషదీపం**

**-శివనామస్మరణతో మార్మోగిన మండల కేంద్రం**

నల్లబెల్లి, నవంబర్ 5, ప్రభాతవార్త



మండలంలోని అన్ని గ్రామాలలో కార్తీకపౌర్ణమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. మండల కేంద్రంలోని శ్రీపార్వతి సమేత రాజరాజేశ్వరస్వామి దేవాలయంలో బుదవారం కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని వేకువజామునుండే భక్తులు పోటెత్తారు. ముందుగా దేవాలయ పూజారి పెందోట మురళిమోహనాచారి, రాజరాజేశ్వర భగవానుడితో పాటు సకల దేవతలకు ప్రత్యేక అలంకరణ చేయడంతో పాటు పూజలు నిర్వహించారు. భక్తులు యదాకొలది స్వామివారికి ప్రత్యేక అభిషేకం చేయడంతో పాటు కార్తీక దీపాలను వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు. 365 వత్తులను ప్రమిదలో అంటించి తమకున్న కష్టాలు, బాదలు, తొలగిపోవాలని శివనామస్మరణ చేసి ఆలయ ప్రాంగణంలో ఉన్న ఉసిరిచెట్టు క్రింద ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో కార్తీకపౌర్ణమి వేడుకలు మండల కేంద్రంలో అంబరాన్ని అంటాయి. మండల కేంద్రంలోని రాజరాజేశ్వరస్వామి దేవాలయంలో ఆకాషదీపోత్సవ కార్యక్రమం దేవాలయ ధర్మకర్త తాటిపెల్లి రవీందర్ చేతుల మీదుగా నిర్వహించారు. ఈ కార్యక్రమం భక్తులను ఆకర్షించింది. ఆకాషదీపాన్ని తిలకరించిన భక్తులు ఓంనమ:శివాయా అంటూ భజనలు చేస్తూ కేరింతలు కొట్టారు. దేవాలయ పూజారి ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు గందెశ్రీనివాస్‌గుప్తా దంపతులు, సభ్యులు పురం భద్రీనాద్, మార్తమార్కండేయ, పాండవుల రాంబాబు, ముత్యాల కుమారస్వామి, ఉడుత వీరన్న, మిగతా కమిటీ సభ్యులు, స్థానిక భక్తులే కాక మండలంలో పలు గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మధుమిత ఆత్మహత్యపై వివరాల సేకరణ

దుగ్గొండి, నవంబర్ 5, ప్రభాతవార్త

దుగ్గొండి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన కావటి మధుమిత ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనపై మానవ హక్కుల సంఘం నర్సంపేట డివిజన్ కన్వీనర్ మచ్చిక రాజు వివరాలు బుధవారం సేకరించారు. లక్ష్మీపురంకు చెందిన కావటి మల్లయ్య బొందమ్మల కూతురు మధుమితను అదేగ్రామానికి చెందిన ముద్దం రాజు ప్రేమిస్తున్నాను అని వేదింపులకు గురిచేయడంతో తీవ్ర ఆందోళనకు గురైన మధుమిత గడ్డిమందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు సంఘటనపై మృతురాలి అక్క కావ్య మానవ హక్కుల సంఘానికి వివరాలు అందజేసినట్లు రాజుగౌడ్ తెలిపారు.



## భక్తి శ్రద్దలతో కార్తీకపౌర్ణమి వేడుకలు

చెన్నారావుపేట, నవంబర్ 5, ప్రభాతవార్త

కార్తీకపౌర్ణమి వేడుకలు మండలంలో భక్తి శ్రద్దలతో జరిగాయి. ఈ వేడుకలను పురస్కరించుకొని ఉదయం నుండే ఇళ్లల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే రాత్రిపూట ఇళ్లముందు దీపాలు వెలిగించి భగవంతున్ని వేడుకున్నారు. ముఖ్యంగా దీపారాధన చేయడంతో కుటుంబ సభ్యులు, పిల్లాపాపలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు. కాగా చెన్నారావుపేటలోని సిద్దేశ్వరాలయానికి భక్తుల తాకిడి కొనసాగింది. రాత్రి వరకు వివిధ గ్రామాల నుండి భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీపారాధన చేసి శివనామస్మరణ నిర్వహించారు.



# శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో కార్తీకమాస వేడుకలు

**చిల్పూర్, నవంబరు 5 ప్రభాతవార్త :**

చిల్పూర్ మండలకేంద్రంలో శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా రమా సహిత సత్యనారాయణస్వామి సామూహిక వ్రతాలు నిర్వహించగా సుమారుగా 40మంది దంపతులు



సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్నారు. కార్తీక పౌర్ణమి కావడంతో దేవాలయం అంతా భక్తులతో కిటకిటలాడింది. వివిధ గ్రామాల నుండి పట్టణాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా దేవాలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్రావు దంపతులు, ధర్మకర్తల మండలి సభ్యులు గోలి రాజశేఖర్, వేముల వెంకటేశ్వర్లు, గనగోని రమేష్ రత్నాకర్ రెడ్డి, వివిధ గ్రామాల నుండి పట్టణాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో భాగంగా ఆలయ కార్యనిర్వహణాధికారి బి. లక్ష్మీప్రసన్న, జూనియర్ అసిస్టెంట్ కె.మోహన్, అర్చకులు బి. రవీందర్ శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరు కిలోమీటర్లే... కానీ ముప్పైరెండు మూలమలుపులు

## - అదుపుతప్పారో ఇక అంతేసంగతులు సుమా..

**నర్మెట, నవంబరు 5 ప్రభాతవార్త :**

నర్మెట మండలకేంద్రం నుంచి పోతారం వెళ్లే బీటీ రహదారి అత్యంత ప్రమాదకరంగా మారింది. ఈసందర్భంగా ఈ రహదారిలో ఆరుకిలోమీటర్ల మేర ముప్పైరెండు మూలమలుపులు ప్రమాదకరంగా ఉండడంతోపాటు




ఏపుగా పెరిగిన ముళ్లచెట్లు పెరగడంతో ఎదురుగా వచ్చేవాహనాలు కానరాకపోవడంతో వాహనదారులు ఏమాత్రం అదుపుతప్పినాకూడా ఇక అంతేసంగతులు. చీకటి పడిందంటే ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ద్విచక్ర వాహనదారులు పలుమార్లు ప్రమాదాలకు గురయ్యారు. ఈతోవ గుండానే వ్యవసాయదారులు తమ పొలాల నుండి జీవాలను పశువులను ఉదయం సాయంత్రంవేళలో గ్రామంలోకి తీసుకురావాలన్న చెట్లపొదలతో ముళ్ళకంచెలతో దారీ నిండి ఉండడంతో పలు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. పలుమార్లు సంబంధిత అధికారులకు తెలియజేసిన వారు స్పందించకపోవడం విచారకరమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా పెరిగిన ముళ్ళ చెట్లు కమ్మేయడంతో వాహన చోదకులు పలుఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తక్షణం అధికారులు స్పందించి ఇరువైపులా ఉన్న సర్కారు తుమ్మ, ముళ్ళ చెట్లను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

# మాజీమంత్రి హరీష్‌రావును పరామర్శించిన బీఆర్ఎస్‌నేతలు

**రఘునాథపల్లి, నవంబరు 5 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి టీ.హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు ఇటీవల మరణించడంతో బుధవారం హైదరాబాదులో ఆయన స్వగృహంలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య నాయకత్వంలో రఘునాథపల్లి మండలం బీఆర్ఎస్ నాయకులు వెల్లి పరామర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్గన్పూర్ బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి వై కుమార్ గౌడ్ మాట్లాడుతూ సత్యనారాయణ రావు మృతి బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హరీష్‌రావు నిరంతరం కార్యకర్తల కోసం పనిచేస్తున్నారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులుగూడ కిరణ్ కుమార్, మండల కన్వీనర్ ముసిపట్ల విజయ్, కుర్ర రాజేందర్ నాయక్, దుబ్బాక హరీష్ గౌడ్, మహేందర్ రెడ్డి, ముప్పిడి సాంబ, బొంగు ఐలయ్య, బాల్నే పరుశరామ్ తదితరులు పాల్గొన్నారు.



# దేవాలయాల్లో సంతరించుకున్న కార్తీకశోభ

**తరిగొప్పుల, నవంబరు 5 ప్రభాతవార్త :**

కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని తరిగొప్పుల మండలంలోని దేవాలయాలు భక్తులతో కిట కిట లాడాయి. మండలకేంద్రంలోని శ్రీదేవి,





భూదేవి సమేత చెన్న కేశవ స్వామి ఆలయంలో ఆలయ పూజారి చెప్పెల సతీష్ శర్మ ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ వ్రతం శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని భక్తితో వ్రత కల్పాన్ని ఆచరించి తరించారు. ఈసందర్భంగా అర్చకులు సతీష్ శర్మ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో తుల తూగాలని, లోక కల్యాణా ర్థమై వ్రత క్రతువు నిర్వహింప చేశామని తెలిపారు. సాయంత్రం వేళ స్థానిక గీతా మందిరంలో భక్తులు కార్తీక దీపాలంకరణ చేసి తమ భక్తి చాటుకున్నారు. కార్యక్రమంలో భక్త కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

**నర్మెట, నవంబరు 5 ప్రభాతవార్త :**

కార్తీక పౌర్ణమి పండుగను మండల ప్రజలు బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయాన్నే తలంటు స్నానాలు ఆచరించిన మహిళలు ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి దీపాలు వెలిగించారు. అనంతరం సాయంకాల సమయంలో ఆలయాల్లో కార్తీక దీపాలు వెలిగించి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా తీర్థప్రసాదాలు స్వీకరించారు.






# భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి వేడుకలు

**రఘునాథపల్లి, నవంబరు 5 ప్రభాతవార్త :**

శివుడికి నచ్చిన మాసమైన కార్తీక మాసం పౌర్ణమి రోజు బుధవారం భక్తులతో రఘునాథపల్లి మండలకేంద్రంతో పాటు మండలంలోని ప్రతీఆలయంలో దీపాలతో కళకళలాడింది. మండలకేంద్రంలోని శ్రీ మహాదేవస్వామి ఆలయంలో తెల్లవారుజాము నుండి మహిళలు భక్తులు



స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఇళ్లల్లో దేవాలయాల్లో దీపాలను వెలిగించి శివయ్యను ఆదరించారు. అభిషేకాలుచేసి స్వామివారి ఆలయంలో మహిళలు దీపారాధనచేసి తులసి కళ్యాణ నిర్వహించారు. కార్తీక పౌర్ణమి రోజున శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ లగిశెట్టి బిక్షపతి దంపతులు ప్రజలకు భోజనాలను ఏర్పాటు చేశారు. శ్రీ మహాదేవస్వామి ఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్ల పెద్ద ఉపేందర్ రేణుక దంపతులు స్వామివారి ఆలయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. దీనితో ఆలయంలో ప్రజలు భక్తులతో పండుగ వాతావరణం నెలకొంది. మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు భక్తిశ్రద్ధల మధ్య కార్తీక పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి పిండిప్రోలు శ్రీనివాస్ శర్మ, వేదకుమార్ గుప్తా, సప్తగిరి, లగిశెట్టి లింగయ్య, బచ్చు చిరంజీవి, మంజుల, రమాదేవి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# పాడిరైతులకు స్టీల్‌క్యాన్ల పంపిణీ

**జనగామ టౌన్, నవంబరు 5 ప్రభాతవార్త :**

ఆదర్శ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం వడ్లకొండ వారి ఆధ్వర్యంలో పాడి రైతులకు బుధవారం స్టీల్‌క్యాన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ జిల్లా విజయ డైరీ ఉపసంచాలకులు ఎన్.గోపాల్ సింగ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ సొసైటీని బలోపేతం చేస్తూ నాణ్యమైన పాలను విజయ డైరీకి అందించి గిట్టుబాటు ధర పొందాలని, దీనితోపాటు పాడి రైతులకు, పశువులకు ఇన్సూరెన్స్‌పై అవగాహన కల్పిస్తూ, పెండింగ్ బిల్లులు క్లియర్ చేస్తానని స్పష్టమైన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మేనేజర్ డాక్టర్ నరేష్ యాదవ్, జనగామ మండల డైరెక్టర్ కుర్రెముల శ్రీనివాస్, రూట్ సూపర్వైజర్ జయసింహా రెడ్డి, వడ్లకొండ అధ్యక్షుడు గోనే మధు, కార్యదర్శి దండెబోయిన భాస్కర్, డైరెక్టర్లు ఉపేందర్, రామ్‌రెడ్డి, రేణుక, మల్లయ్య, శ్రీహరి, వెంకటమ్మ, రైతులు బాలయ్య, చంద్రయ్య, కరుణాకర్, ఉప్పలయ్య, చంద్రమౌళి పాల్గొన్నారు.



# విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించాలి

**-డిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.లింగారెడ్డి**

నర్సంపేట, నవంబర్ 5, ప్రభాతవార్త

విద్యారంగాన్ని అభివృద్ధి పరచుకోవాల్సిన బాధ్యత మన అందరి ఉందని, దానికి ప్రభుత్వం చొరవ చూపి ఎక్కువ నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.లింగారెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణంలోని బాలాజీ మహిళా పీజీ, డిగ్రీ కళాశాలలోబుధవారం ఏర్పాటుచేసిన జిల్లా సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ విద్యారంగం పేదలకు అందని విధంగా తయారు కావడం జరిగిందన్నారు. పాలకులు కేటాయించవలసిన నిధుల కేటాయింపులో పక్షపాతం చూపడం తో విద్యారంగం ముందుకు పోవడం లేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని మానవనరుల అభివృద్ధిలో భాగంగా కాకుండా లాభనష్టాల కోణంలో చూపడంతో నేడు విద్యారంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటుందన్నారు అందరికీ విద్య అందాలనే కొఠారి కమిషన్ ను అమలు పరచకుండా వ్యాపారంగా చూడడంతో నేడు విద్యారంగం వెనుకబడిపోయిందన్నారు. గ్రామీణ ప్రాంతా బడుగు బలహీన వర్గాల చదువు కోసం




ప్రభుత్వాలు శ్రద్ధ చూపకపోవడమే దీనికి ప్రధానమైన కారణం అన్నారు. విద్యారంగాన్ని కాపాడుకోవడానికి ఐక్యంగా ఉండి పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. డెమొక్ర టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు రఘు శంకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యారంగాన్ని కాపాడడం కోసం అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పోయి ఉద్యమించవలసిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వాలు మారినప్పటికీ విద్యారంగంలో మార్పు లేదన్నారు. డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులుగా పనిచేసిన కాగిత యాకయ్య పదవీ విరమణ సందర్భంగా ఆయనను డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అభినందించారు. జిల్లా సదస్సులో అధ్యాపక జ్వాలా సంపాదకుడు డాక్టర్ గంగాధర్, డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏ. శ్రీనివాస్ రెడ్డి, బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ ఏ. రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ రామ్ రాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల గోవిందరావు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల గోవిందరావు, నర్సంపేట ఎంఈఓ కొర్ర సారయ్య, ఉమ్మడి జిల్లా పూర్వ అధ్యక్షులు గుంటి రామచందర్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు జి. ఉప్పలయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు నెల్లుట్ల భాస్కర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి తంగెళ్ల సుదర్శన్, జిల్లా ఉపాధ్యక్షులు దార్ల రవీందర్ రాష్ట్ర కౌన్సిలర్ కొమ్మాలు జిల్లా ఉమా శంకర్ ఉపాధ్యక్షురాలు సుధారాణి, వివిధ మండలాల బాధ్యులు ఎస్కే సర్దార్ కొర్ర రమేష్ మాలోతు జగన్ ఈదుల వెంకటేశ్వర్లు రావుల దేవేందర్ శ్యాంప్రసాద్, ఉమా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి

**-సీఐటీయూ జిల్లా కార్యదర్శి అరూరి కుమార్**

నర్సంపేట, నవంబర్ 5, ప్రభాతవార్త

కనీస వేతనం చట్టం 26 వేలు అమలు చేయాలని సీఐటీయూ వరంగల్ జిల్లా కార్యదర్శి ఆరూరీ కుమార్ అన్నారు, సిఐటియు పట్టణ మహాసభ జిల్లా కమిటీ సభ్యులు కందికొండ రాజు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు వరంగల్ జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్ హాజరై ఉపన్యసిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. కార్మికుల పని 8 గంటల నుంచి 10 గంటలకు ప్రభుత్వం పెంచిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చి కార్మికులను బానిసలుగా మార్స్తుందని విమర్శించారు. కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు ఆశా కార్యకర్తలకు అంగన్వాడీ టీచర్స్ కు రాయాలకు మొదలగు అన్ని రకాల కార్మికు లకు




కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారన్నారు. బిల్లింగ్ కార్మికుల పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కారం చేయకుంటే రాబోయే రోజులలో పోరాటం ఉధృతం చేస్తామని అన్నారు. కార్మిక కర్షకుల ఐక్యతతో ఉద్యమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు హన్మకొండ శ్రీధర్, అనంతరం పట్టణ సమన్వయ కమిటీ ఎన్నుకున్నారు. కమిటీ కన్వీనర్ గా కందికొండ రాజు, కమిటీ సభ్యులుగా బుర్రి ఆంజనేయులు, ఇప్ప సతీశ్, పస్తం ఎల్లయ్య, వేములపల్లి సుధాకర్, తెలకపల్లి లక్ష్మి నారాయణ పాలకుర్తి మధు, బొచ్చు రంజిత్, ఈసంపెల్లి యాకయ్య, ఇటిపాముల వెంకన్నలను ఎన్నుకున్నారు.

# అమరవీరుల ఆశయ సాధన కోసం కృషి చేయాలి

నర్సంపేట, నవంబర్ 5, ప్రభాతవార్త

అమరవీరుల ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఐ (ఎంఎల్)మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. నర్సంపేటలోని అంబేద్కర్ వద్ద మాస్ లైన్ జండా ను దార లింగన్న ఎత్తగా రవి ముఖ్య అతిథి గా పాల్గొని మాట్లాడుతూ భారతదేశంలో కొనసాగుతున్న దోపిడి, పీడన అణిచివేతలకు వ్యతిరేకంగా ఎంతో విలువైన ప్రాణాలు అర్పించిన వీరులను వారి త్యాగాలను ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. నూతన ప్రజాస్వామ్య విప్లవ లక్ష్యంగా భారతదేశంలో వేలాది మంది తమ రక్త తర్పణలు చేసి ప్రజలకు విజయాలు సాధించి పెట్టారని కొనియాడారు. విప్లవం




కావాలని పేదల రాజ్యము ఏర్పడాలని నిరుద్యోగం పేదరికం ఆకలి చావును వలసలు వివక్షత లేని నూతన సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు. ఇటీవల చూసిన భారీ వర్షాలతో పెద్ద ఎత్తున దెబ్బతిన్న రైతన్న ఆదుకోవడానికి ప్రభుత్వ యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఉన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి జాతీయ విపత్తు కింద పంట దెబ్బతిన్న రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. అసంఘటిత రంగాల కార్మికులకు కనీస వేతనం అందక జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు చిర్ర సూరి మాట్లాడుతూ విప్లవకార్ల నాయకత్వంలో లక్షలాది ఎకరాల భూములను చదును చేసుకొని ప్రజల అనుభవిస్తున్నారని అన్నారు.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డురి రాజు, డివిజన్ నాయకులు కత్తుల కొమురయ్య, బి. కట్టయ్య, గట్టికొప్పుల రవి, జి సుధాకర్, ఆలోచన,ఘనపతి, వెంకట్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# నర్సంపేట వార్త

## ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థినికి ఘనంగా సన్మానం

నర్సంపేట, నవంబర్ 5, ప్రభాతవార్త



మండలంలోని గురిజాల గ్రామానికి చెందిన ఆముదాల భాగ్యలక్ష్మి లక్ష్మీ నారాయణ దంపతుల కూతురు ప్రహర్ష కు ఎంబిబిఎస్ సీటు వచ్చినందున బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ పార్టీ అధ్యక్షుడు చిన్నపెల్లి నర్శింగం మాట్లాడుతూ మంచిగా చదివి గొప్ప డాక్టర్ అయి పేదలకు వైద్య సేవలు చేయాలని కోరారు. మాజీ ఎంపీటీసీ లు గడ్డం కొమురయ్య,బండారి శ్రీలత రమేష్,న్యాయవాది,పార్టీ క్లస్టర్ ఇన్చార్జి మోటురీ రవి,రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ అన్న రాజమల్లు,మండల పార్టీ ఉపాధ్యక్షుడు అల్లి రవి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పత్రీ కుమారస్వామి,గౌడ సంఘం గౌరవ అధ్యక్షుడు మంచిక దేవేందర్,మాజీ వార్డు సభ్యులు కొక్కు రాంరాజు,మాజీ ఎస్ఎంసీ చైర్మన్ కొమ్మ రవి,మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు దుడేల ప్రకాశ్,మాజీ నీటి సంఘం అధ్యక్షుడు మాటురీ రవీంద్రచారి,యూత్ మండల సహాయ కార్యదర్శి బుస శ్రీశైలం,సీనియర్ నాయకులు పర్స కోటిలింగం,మర్ద నవీన్,సామల సతీష్,యశోద నరసింగం,బండారి మధుకర్,కునమల్ల కిరణ్ తదితులున్నారు.

## 3వ రోజు బంద్‌లో పాల్గొన్న విద్యాసంస్థలు

నర్సంపేట, నవంబర్ 5, ప్రభాతవార్త



ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఇన్స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో బుధవారం 3వ రోజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నత విద్యా సంస్థలు బంద్‌లో పాల్గొన్నాయి. నిరసనలో భాగంగా అమరవీరుల స్థూపం దగ్గర వినతిపత్రాన్ని యాజమాన్యాలు సమర్పించాయి. ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి వెంటనే ఉపకార వేతనాలు ఇవ్వాలని విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం ఆడుకోవద్దని, విద్యార్థుల భవిష్యత్ కోసం తక్షణమే ఉపకారవేతనాలు అందించాలని యాజమాన్యాలు డిమాండ్ చేశారు. సిద్ధార్థ కళాశాల అధినేత గోగుల ప్రభాకర్ రెడ్డి, ఆచార్య కళాశాల జీజుల సాగర్, బాలాజీ కళాశాల ప్రిన్సిపల్ రామరాజు, అధ్యాపకులు రామరాజు, అనిల్ కుమార్ శ్రీనివాస్, దూదయ్య ఇతరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీకపౌర్ణమి రుద్రాభిషేకాలు

నెక్కొండ, నవంబర్ 5, ప్రభాతవార్త

నెక్కొండలోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని భక్తులతో ఆలయం కిటకిటలాడింది. కార్తీక పౌర్ణమి పరమశివుడికి ప్రీతికరం కావడంతో భక్తులు పంచామృతాలతో అభిషేకం చేశారు . ఆలయ అర్చకులు బివిఎన్ శాస్త్రి ఆధ్వర్యంలో రుద్రాభిషేకం నిర్వహించి తీర్థ ప్రసాద వితరణ చేశారు. శివార్చనలు ,బిల్వార్చనలు సాగాయి. శివనామస్మరణతో ఆలయంలో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. శ్రీ సీతారామచంద్ర స్వామి,భవాని పార్వతి పరమేశ్వరులను ,వాసవి అమ్మవారు, గణపతి నాగేంద్ర సుబ్రహ్మణ్యస్వామి వార లను భక్తిశ్రద్ధలతో కొలిచి మొక్కులు చెల్లించుకున్నారు.



# విద్యారంగ సమస్యలను విస్మరించిన ప్రభుత్వాలు

**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు**

**ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా**

**భూపాలపల్లి, నవంబర్ 05, ప్రభాతవార్త**

రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విఫలమైందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోతుకు ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూరు నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జోసఫ్ లు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అవుతుందని, ఇప్పటివరకు విద్య రంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారయింది అన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వం విద్యారంగ



సమస్యలను పరిష్కరించలేదని, ముఖ్యంగా రాష్ట్రంలో 9000 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఉన్నాయని, పెండింగ్ బకాయలను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం సరైంది కాదన్నారు. ప్రభుత్వం వెంటనే విద్యా శాఖ మంత్రిని ఏర్పాటు చేసి విద్య రంగానికి అధిక నిధులు కేటాయించాలని కోరారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో విద్య రంగ సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని కళాశాల హాస్టల్ భవనానికి సొంత భవనం ఏర్పాటు చేయాలని, ఎస్సీ ఎస్టీ కళాశాల బాయ్స్ హాస్టల్ కు సొంత భవనం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేసి విద్య రంగాన్ని అభివృద్ధి చేయాలని కోరారు లేనియెడల రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ ధర్నాకు ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వేముల శ్రీకాంత్ తన సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రేణుకుంట్ల ప్రవీణ్, పోతుల పవన్, రమాకాంత్, పవన్, శ్రీనివాస్, అజయ్, సురేష్, వంశీ, కృష్ణ , నవీన్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవం

**ఆలయాల్లో భక్తుల సందడి**

**భూపాలపల్లి, నవంబర్ 05, ప్రభాతవార్త**



కార్తీక పౌర్ణమి సందర్భంగా భూపాలపల్లి మంజూరునగర్ లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం నందు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే, ఆలయ ధర్మకర్తలు గండ్ర వెంకట రమణా రెడ్డి, జ్యోతి పాల్గొన్నారు. అనంతరం భక్తులకు నారాయణ రావు, శ్రీనివాస్, రవి, నాగేశ్వరరావు, ముత్యాలు రావు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. భూపాలపల్లి పట్టణంలోని శ్రీశ్రీశ్రీ చతుర్రూప అయ్యప్ప స్వామి దేవాలయం గీతా మందిరం సుభాష్ కాలనీ శ్రీ సీతా రామాంజనేయ స్వామి ఆలయం, శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయం లో కార్తీక మాసం పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా ఆలయాల్లో భక్తులతో రద్దీగా మారాయి.

## ఉద్యోగులకు హాజరుపై కౌన్సిలింగ్

**భూపాలపల్లి, నవంబర్ 05, ప్రభాతవార్త**



తక్కువ మస్టర్లు నమోదు చేసిన ఉద్యోగులకు కేటీకే ఎనిమిదవగని ఆవరణలో బుధవారం ప్రాజెక్ట్, గని మేనేజర్లు కౌన్సిలింగ్ నిర్వహించారు. కంపెనీ ఉత్పత్తి మరియు ఉద్యోగుల క్రమశిక్షణను దృష్టిలో ఉంచుకుని, తక్కువ హాజరు నమోదు చేసిన సిబ్బందికి యాజమాన్యం తరపున ఒక ప్రత్యేక కౌన్సెలింగ్ సెషన్ నిర్వహించారు. 16 కంటే తక్కువ భూగర్భ మస్టర్లు , 20 కంటే తక్కువ ఉపరితల మస్టర్లు నమోదు చేసిన ఉద్యోగులు ఈ సెషన్‌కు హాజరయ్యారు.ఈ కౌన్సెలింగ్ సెషన్‌కు ప్రాజెక్ట్ మేనేజర్ రాంబాబు, గని మేనేజర్ సునీల్ కుమార్, సంక్షేమ అధికారి సాయికృష్ణ, మరియు కార్యాలయ సూపరింటెండెంట్ కిరణ్ నాయకత్వం వహించారు.ఉద్యోగులకు సరైన మార్గనిర్దేశం, ప్రేరణ అందించే ఉద్దేశంతో ఈ సెషన్ జరిగింది. యూనియన్ నాయకులైన శంకర్, శ్రీనివాస్, మరియు కృష్ణారెడ్డి సమక్షంలో అధికారులు సిబ్బందికి తగిన సలహాలు అందించారు.హాజరు పట్ల ఉద్యోగులకు ఉన్న బాధ్యతను, క్రమం తప్పకుండా పనికి రావడం వలన కలిగే ప్రయోజనాలను మేనేజ్మెంట్ బృందం వివరించింది. అంతేకాకుండా, ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడానికి, వ్యక్తిగత వృద్ధిని సాధించడానికి క్రమబద్ధమైన హాజరు అత్యంత ముఖ్యమని నొక్కి చెప్పారు. ఈ సందర్భంగా, ఉద్యోగులందరూ ఇకపై 150 కంటే ఎక్కువ భూగర్భ మస్టర్లు మరియు 200 కంటే ఎక్కువ ఉపరితల మస్టర్లు తప్పనిసరిగా నమోదు చేయాలని అధికారులు గట్టిగా సూచించారు. సంస్థాగత లక్ష్యాలను చేరుకోవడంలో ఉద్యోగులందరూ సహకరించాలని వారు కోరారు.

## మిరప తోటలో నీరు నిలువకుండా చూసుకోవాలి

**-జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సునీల్ కుమార్**

**మల్హర్‌రావు, నవంబర్ 5, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో బుధవారం జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఏ.సునీల్ కుమార్ ఇటీవల కురిసిన అధిక వర్షంతో నీట మునిగిన మిరప పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడి ప్రస్తుతం మిరప తోటలో వస్తున్న వివిధ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రైతులకు పలు సూచనలు తెలియజేశారు. మిరప పంటలో నిల్వ ఉన్న నీటిని వెంటనే బయటకు వెళ్లేలా గుంటలు, కాలువలు త్రవ్వి డ్రైనేజీ సదుపాయాలు ఏర్పాటు చేయాలని అదేవిధంగా తోట చుట్టూ నీటి ప్రవాహం సులభంగా ఉండేలా కాల్వలు, నాళాలు శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. మిరప పంటలో అధిక తేమ కారణంగా వేరు కుళ్ళు వ్యాధి వచ్చే ప్రమాదం ఉందని, దీని నివారణ కొరకు నీరు తగ్గిన వెంటనే ట్రైకోడెర్మా విరిడే లేదా ఫ్సూడోమోనాస్ ఫ్లోరసెన్స్ కలిగిన జైవ నాశనకారిని (బయో-ఫంగిసైడ్) వేర్ల చుట్టూ పిచికారీ చేయాలన్నారు. 1 కిలో ట్రైకోడెర్మా + 100 కిలోల పూడి ఆవు పేడ లేదా ఎరువులో కలిపి తోటలో చల్లడం ద్వారా వేరుల వ్యాధులను నియంత్రించవచ్చని తెలిపారు. జీవ సంబంధిత పద్ధతులతో పాటు అవసరమైతే రసాయనిక ఫంగిసైడ్లను కూడా వాడవచ్చని సూచించారు. వేరు కుళ్ళు నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా/లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలి లేదా మెటాలాక్సిల్ + మాంకోజెబ్ 2.5 గ్రా/లీటర్ నీటిలో కలిపి స్ప్రే చేయవలసిందిగా తెలిపారు.

## మైనింగ్ స్టాఫ్ సమస్యలను పరిష్కరించాలి

**భూపాలపల్లి, నవంబర్ 05, ప్రభాతవార్త**




సింగరేణిలో పనిచేస్తున్న మైనింగ్ స్టాఫ్ సమస్యలను పరిష్కరించాలని ఐ ఎన్ టి యు సి భూపాలపల్లి ఏరియా మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ గడిపే చక్రపాణి డిమాండ్ చేశారు. భూపాలపల్లి ఏరియాలోని కేటీకే 5,6 గనులలో ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం భూపాలపల్లి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మధుకర్ రెడ్డి సహకారంతో మైనింగ్ స్టాఫ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుపోయారు. ఈ సందర్భంగా గడిపే చక్రపాణి మాట్లాడుతూ సీనియర్ మైనింగ్ సర్దార్లను పని స్థలాలకు సర్దార్ గా మాత్రమే పంపించాలని ఫిల్లింగ్ కు పంపించరాదని కోరారు. ఓవర్ మెన్ మైనింగ్ సర్దార్ లకు షార్ట్ ఫైర్ లకు ప్రత్యేక రూములు కేటాయించాలని అట్టి గదులను వారికి అనుగుణంగా ఏర్పాటు చేయాలని కోరారు. గనుల ఆవరణలో వెస్టన్ వాష్రూమ్లను నిర్మించాలని అవకాశాలను బట్టి కార్పొరేట్కు ప్రతిపాదన పంపాలని కోరారు. బలవంతంగా ఓవర్ మెన్ సర్దార్ దోరు చేయించాలని బి గ్రేడ్ ఓవర్మెన్ ప్రమోషన్ లో ఉన్న వాళ్ళని గత నెలలో అండర్ మేనేజర్ గా వెళ్లిన వారి స్థానంలో ఓవర్ మెన్ లకు ప్రమోషన్ కల్పించాలని కోరారు. ఆయా గనులకు చెందిన ఫిట్ సెక్రటరీలు కేంద్ర కమిటీ నాయకులు రాజేందర్ జోగు బుచ్చయ్య రఘుపతి రెడ్డి రత్నం సమ్మిరెడ్డి నరేంద్ర సంపత్ ఏం సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారిని దర్శించుకున్న అదనపు ఎస్పి నరేష్ కుమార్

**మహదేవపూర్, నవంబర్ 5, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం కార్తీక మాసం పురస్కరించుకుని కార్తీక పౌర్ణమి సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ నరేష్ కుమార్ స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ శుభానందాదేవి ఆలయంలో ప్రత్యేక కుంకుమార్చన చేశారు. అనంతరం వారికి అర్చకులు ఆశీర్వచనం చేసి స్వామివారి



శేష వస్త్రములు అందించారు. కార్తీక పౌర్ణమి, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులకు భారీ బందోబస్త్ చేపట్టారు. కార్యక్రమంలో కాటారం డిఎస్పి సూర్యనారాయణ, కాళేశ్వరం ఎస్సై గన్ రెడ్డి తమాషా రెడ్డి, మహదేవపూర్ ఎస్సై కే.పవన్ కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మూల మధుకర్‌రెడ్డి వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

**-సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి**

**జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య**

**బయ్యారం,నవంబర్5,ప్రభాతవార్త:**

బయ్యారం సొసైటి మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మూల మధుకర్‌రెడ్డి మా పార్టీపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య తెలిపారు. బుధవారం స్థానిక గడ్డం వెంకట్రామయ్య విజ్ఞానకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బయ్యారం మండలకేంద్రంలో తనపై హత్యాయత్నం చేసిన వారిపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్‌రెడ్డి రిలే నిరాహార దీక్ష చేస్తుంటే ఆయనకు సంఘీభావం తెలిపితే మా పార్టీపైన, ప్రతిపక్ష పార్టీలపైన అనేక తప్పుడు ఆరోపణలు చేయడం సరైంది కాదని, మా పార్టీపై తప్పుడు విమర్శలు చేయడం మానుకోవాలని సూచించారు. మా పార్టీని ఎర్రభూముల పార్టీగా పెర్కొనడం దుర్మార్గమని మా పార్టీ నాయకులకు ఎక్కడ వందల ఏకరాలు ఉన్నాయో తెలుపాలన్నారు. ఉప్పలపాడులో




కాంగ్రెస్ పార్టీ దొరలకు వ్యతిరేకంగా పోరాడి వారి ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూములను ప్రజలకు పంచిపెట్టిన చరిత్ర మా పార్టీదే అన్నారు. దొరలకు వ్యతిరేకంగా పోరాడిన మా కార్యకర్త గుగులోతు దేవ్లాను దారుణంగా హత్య చేసిన చరిత్ర మీదేనన్నారు. ఏకరం భూమి కూడా ఆశించకుండా వేల ఏకరాల్లో పొడు భూములు పంచి అట్టి భూములకు పట్టాలు ఇవ్వాలని పోరాటం చేసి ప్రాణాలు అర్పించిన చరిత్ర మా పార్టీకి ఉందన్నారు. పొడుభూములకు పట్టాలు ఇప్పించానని మధుకర్ రెడ్డి చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఎంతోమంది మా పార్టీ నాయకులు, కార్యకర్తలు రక్తార్పణ చేసి పొడు భూములను పంచిపెట్టారని మా పార్టీ పొరాట ఫలితంగానే పేద రైతులు పట్టాలు పొంది నాలుగు మెతుకులు తింటున్నారన్నారు. అంతేగాని మధుకర్‌రెడ్డి ఉన్న పార్టీ అధికారంలో ఉన్నప్పుడే వేలాది ఏకరాల పొడుభూములు బలవంతంగా రైతుల నుండి లాక్కున్నప్పుడు నోరు మెదపని నువ్వు కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన పట్టాలను కాంగ్రెస్ నాయకుడు నేనే పట్టాలు ఇప్పించానని చెప్పడం ఆస్యాస్పదం అన్నారు. చిత్తశుద్ధి గురించి మధుకర్‌రెడ్డి మాట్లాడడం అంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని, మధుకర్‌రెడ్డి చిత్తశుద్ధి ఎంటో, మా పార్టీ చిత్తశుద్ధి ఎంటో బయ్యారం మండల ప్రజలకు తెలుసని అన్నారు. ఇకపై మా పార్టీపై, పార్టీ నాయకత్వంపై చౌకబారు విమర్శలు మానుకోవాలని హితవుపలికారు. తుడుం వీరభద్రం, ఏపూరి వీరభద్రం, నేతకాని రాకేష్, యాకుబ్‌పాషా, నాగేశ్వర్ రావు, తిరుమలేష్, మంగిలాల్, ఐలయ్య, మురళి, యుగంధర్, విశ్వనాధం, శ్రీను, సుధాకర్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో భక్తులతో కిటకిట లాడిన శైవక్షేత్రాలు

**ఉదయం నుండి మొదలైన అభిషేఖాలు దీపారాధనలు**

**ప్రత్యేక పూజలు నిర్వహించిన**

**నగర మేయర్ గుండు సుధారాణి**

వరంగల్ సిటీ నవంబర్ 5 ప్రభాతావార్త



కార్తీకమాసం పురష్కరించుకుని గ్రేటర్ వరంగల్ మహానగరంలోని సిద్దేశ్వర ఆలయం, వేయి స్థంబాల ఆలయం, భద్రకాలి ఆలయాలు భక్తులతో కిటకిట లాడాయి. బుధవారం కార్తీకపౌర్ణిమ పర్వదినం సందర్భంగా నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కార్తీకమాసం విశిష్టత స్నానం, దానం, దీపారాధన, పూజలు వంటి పవిత్ర కార్యాలకు చాలా ప్రాముఖ్యత కలిగి ఉంది. ఈ మాసంలో చేసే పుణ్యకార్యాలు పాపాలను పోగొట్టి, మోక్షం ప్రసాదిస్తాయని, ముఖ్యంగా శివకేశవుల అనుగ్రహాన్ని పొందేందుకు ఇది ఉత్తమ మాసమని పురాణాలు చెబుతున్నాయి. ఈ మాసంలో సూర్యోదయానికి ముందే నదీస్నానం చేయడం, దీపాలు వెలిగించడం, వనభోజనాలు చేయడం ముఖ్య ఆచారాలు. సూర్యోదయానికి ముందు నదులు, బావులు, కాలువల్లో స్నానం చేయడం చాలా పుణ్యఫల దాయకం. శివాలయం లేదా ఇంటిలో దీపారాధన చేయడం, ముఖ్యంగా ఉసిరి చెట్టు కింద దీపం పెట్టడం చాలా విశిష్టమైనది. కార్తీకమాసంలో చేసే దానాలకు విశేష ప్రాముఖ్యత ఉంటుంది. శివుడికి ప్రీతికరమైన ఈ మాసంలో శివ, కేశవులను పూజించడం వల్ల విశేష ఫలితాలు లభిస్తాయి. ఉపవాస వ్రతాలు, దీపదానాలు చేయడం వల్ల పాపాలు తొలగిపోతాయి. వర్షాలు తగ్గి, వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటూ పుణ్యకార్యాలకు అనుకూలంగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి సునీత, ప్రధాన అర్చకులు శేషు, గంగు ఉపేంద్ర శర్మ, సురేష్ ఆలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న ఓరుగంటి పూర్ణ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శోభాయమానంగా ఆలయాలు

**గోదావరి వద్ద ప్రతిష్ట బందోబస్తు నిర్వహించిన పోలీసులు.**

**పినపాక,ప్రభాతవార్త,నవంబర్ 5.**

కార్తీక మాసంలోనే పవిత్ర రోజైనా కార్తీక పౌర్ణమి సందర్భంగా మండల వ్యాప్తంగా బుధవారం ఆలయాలు భక్తులతో కిక్కిరిసాయి.అత్యంత వైభవంగా కార్తీకదీపోత్సవం ఆలయాలలో భక్తుల కోలాహలంతో జరిగింది. భక్తులు తెల్లవారుజామునే నదీ స్నానాలు ఆచరించి మండల పరిధిలోని చింతల బయ్యారం గ్రామం గోదావరి నది ఆనుకొని నిర్మించిన కాకతీయుల కాలంలో నిర్మించిన శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో భక్తులు కార్తీకదీపలు వేలిగింది ప్రత్యేక పూజలు నిర్వహించారు.అదేవిధంగా కాకతీయుల కాలంలో సీతంపేట గ్రామంలో నిర్మించిన మరో శ్రీ రాజరాజేశ్వరి ఆలయం తెల్లవారుజాము నుంచే భక్తులతో కిటకటలాడింది. దిగినేపల్లి, టీ కొత్తగూడెం జానంపేట మల్లారం,ఇ బయ్యారం,ఉప్పాక పినపాక గ్రామాల్లో ఆలయాలు రోజంతా భక్తులతో నిండిపోయాయి. సాయంకాలం శివాలయలు కార్తీకదీపలతో శోభాయ మానంగా మారాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ముందస్తు చర్యలు తీసుకున్నారు.గోదావరి వద్ద స్నానానికి వచ్చే భక్తులకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా స్థానిక ఇ బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు,ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకున్నారు.

## మండలంలో రేగా పర్యటన పలువురికి పరామర్శ

**అశ్వాపురం,ప్రభాతవార్తనవంబర్ 05**

అశ్వాపురం మండలంలో బుధవారం పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు పర్యటించారు. ఈ సందర్భంగా వారు మొండికుంటలో అశ్వాపురం మాజీ ఎంపీపీ కొల్లుమల్లారెడ్డి సతీమణి కొల్లు లక్ష్మమ్మ ఇటీవల హైదరాబాదులో శస్త్ర చికిత్స చేయించుకుని స్వగృహానికి రావడంతో వారిని పరామర్శించి, అదే గ్రామంలో బుధవారం ఎడ్ల సైదిరెడ్డి పరమపదించటంతో వారి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి , సీనియర్ నాయకులు కాసరబాద శ్రీనివాస్,మిట్ట కంటి వెంకటరెడ్డి,వెంగళ బిక్షం రెడ్డి, వల్లభనేని వసంతరావు,ఎడ్ల ప్రతాపరెడ్డి,శ్యామల యాదగిరి రెడ్డి,శ్యామల పుల్లారెడ్డి,పాయం సీతారాములు,మొండికుంట గ్రామ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పాటి మన్మధ రెడ్డి,రామగిరి భాస్కర్, బీసీ సెల్ నాయకులు తాటిపాముల రమేష్ బొడ్డోజు రామాచారి,అంబటి కర్ర శ్రీను,పాయం ఎర్రయ్య,కళ్లెం సత్తిరెడ్డి, బిరెడ్డి వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## బిఆర్ఎస్ కార్యాలయంపై దాడి హేయమైన చర్య

**-రాష్ట్రంలో నడుస్తుంది ప్రజా పాలన కాదు రాక్షస పాలన**

**-బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కీర్తి ఉదయ్**

**బయ్యారం,ప్రభాతవార్త, నవంబర్5**



మణుగురు బిఆర్ఎస్ కార్యాలయంపై దాడి చేసి సామాగ్రిని తగులబెట్టి బిఆర్ఎస్ కార్యకర్తలను తీవ్రంగా గాయపరిచిన కాంగ్రెస్ గుండాలను వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ బయ్యారం పట్టణ యూత్ అధ్యక్షులు కీర్తి ఉదయ్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో దమ్ముంటే రాజకీయంగా ఎదుర్కోవాలే తప్పా ఇలాంటి నీతిమాలిన చర్యలు మానుకోవాలన్నారు. రేగ కాంతారావును రాజకీయంగా ఎదుర్కోలేని దమ్ములేని నాయకులు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతూ బిఆర్ఎస్ నాయకులను భయభ్రాంతులకు గురిచేయాలనుకుంటే ఒక్కొక్క బిఆర్ఎస్ కార్యకర్త అగ్గి కాగడాల్లా మారి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేస్తామని అన్నారు. ఆయన వెంట నీలారపు సంపత్‌యాదవ్ ఉన్నారు.

## మాజీమంత్రి హరీష్‌రావుకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

**బయ్యారం,నవంబర్5,ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర మాజీమంత్రి, సిద్దపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తండ్రి సత్యనారాయణ ఇటీవల మరణించగా బుధవారం ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ హరిసింగ్‌నాయక్ దంపతులు సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం హరీష్‌వును పరామర్శించారు. ఈ పరామర్శించిన వారిలో బయ్యారం మండలపార్టీ అధ్యక్షుడు తాత గణేష్, ఉపాధ్యక్షులు మురళికృష్ణ, గంట రాము, రాయల రాజేష్, ఇర్ప రాజేష్‌లు ఉన్నారు.

## విత్తనాలు,ఎరువుల కొనుగోలుపై రైతులకు అవగాహన

**బయ్యారం,నవంబర్5,ప్రభాతవార్త:**



రబీపంట 2025-26సంవత్సరానికి గాను రైతులు ఎరువులు, విత్తనాల పంపిణి, పంటల నమోదుకు సంబందించిన వివరాలను వ్యవసాయ అధికారుల సూచనల మేరకు సాగుచేయాలని మండల ఏవో రాజు అన్నారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ రైతులు లైసెన్స్ పొందిన దుకాణాదారులు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ఆగ్రో రైతు కోఆపరేటివ్ సొసైటీల ద్వారా విత్తనాలు కొనుగోలు చేయాలని తెలిపారు. దుకాణదారుడు లైసెన్స్‌ను స్పష్టంగా కనబడేలా ప్రదర్శించాలని, బిల్లులు ఇవ్వాలన్నారు. అనధికార దుకాణాదారుల నుండి విత్తనాలు, మందులు కొనుగోలు చేసి మోసపోవద్దన్నారు. విత్తనాలు మొలకెత్తని సమయంలో బిల్లు ద్వారా సంబందిత షాప్‌పై పిర్యాదు చేయవచ్చని సూచించారు. రైతులు విత్తనాల బిల్లులు పంట పూర్తి అయ్యేవరకు భద్రపరుచుకోవాలనిసూచించారు.

# కమనీయం శివపార్వతుల కళ్యాణం ..

## కనువిందు చేసిన దీపోత్సవం

*గూడూరు, నవంబర్ 5, ప్రభాతవార్త*

కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా గూడూరులోని సనాతన శివాలయంలో బుధవారం రాత్రి శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో



నిర్వహించిన లక్షదీపోత్సవ వేడుక కనువిందు చేసింది. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు ఈ వేడుకలను కనులారా తిలకించి పులకించిపోయారు. స్వామివారి కల్యాణోత్సవం అనంతరం ఆలయ ప్రాంగణంలో జ్వాలాతోరణ కార్యక్రమాన్ని కూడా ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దీప ఉత్సవం కొరకు ముందుగానే పెద్ద సంఖ్యలో ప్రమిదలతో అలంకరించి ఉంచారు. స్వామి వారి కళ్యాణం జరుగుతుండగా మహిళా భక్తులు ప్రమిదలను శివనామ స్మరణ మధ్య వెలిగించారు. దీపోత్సవాన్ని ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు ప్రారంభించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా శివాలయం బుధవారం



ఉదయం నుండి భక్తులతో కిటకిటలాడిపోగా రాత్రి నిర్వహించిన వేడుకలు అసాంతం అలరించాయి. ఈ వేడుకల్లో ఆలయ కమిటీ చైర్మన్ ఏపూరి రవీందర్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు నూనావత్ రమేష్ నాయక్, వాంకుడోత్ కొమ్మాలు నాయక్ , హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు పింగిలి శ్రీనివాస్, కమిటీ ప్రతినిధులు గాదె సాగర్, పెసరి శివ, బీరం సురేందర్ రెడ్డి, దుర్గాల శేఖర్ లతో మాదాసు రమేష్ తదితరులు పాల్గొన్నారు. కళ్యాణోత్సవాన్ని ఆలయ అర్చకులు భాను ప్రకాష్ శాస్త్రి ఆధ్వర్యంలో పలువురు అర్చకులు నిర్వహించారు.



## బ్రిడ్జిలకోసం నిరసన చేసిన వారిని జైల్లో సరికాదు

### - నిరసనకారులను విడుదల చేయాలని రాస్తారోకో

### - ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

బ్రిడ్జి నిర్మాణం చేయాలని నిరసన చేసిన యువకులను జైల్లో పెట్టడం ఎంతవరకు సమంజసమని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రశ్నించారు. బుధవారం జనగామ సబ్‌జైలులో రిమాండ్‌కు వెళ్లిన చీటకోడూరు, గానుగుపహాడ్ బ్రిడ్జి సాధన సమితి సభ్యులను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. అనంతరం అక్కడినుంచి కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సిద్దిపేట మెయిన్‌రోడ్డుకు చేరుకుని ఎల్ఐసీ కార్యాలయం ముందు రోడ్డుపై అడ్డంగా రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జనగామ నియోజకవర్గంలోని బ్రిడ్జిలను భాగుచేయించాలని రెండేళ్లుగా ప్రజలు, రాజకీయ పక్షాలు కోరుతున్నాయని, వీటిగురించి అసెంబ్లీలో మాట్లాడడంతోపాటు మంత్రులకు వినతిపత్రాలుకూడా అందించామన్నారు. ఈసందర్భంగా గానుగుపహాడ్ బ్రిడ్జి సగం నిర్మాణం పూర్తయ్యిందని, మిగిలిన నిధులు విడుదల చేస్తే నిర్మాణం పూర్తికావడం జరుగుతుందని కానీ నిధులు మంజూరు చేయడం లేదన్నారు. ఐతే ఈసందర్భంగా మంత్రి కోమటిరెడ్డికి మొదటిసారిగా లేక ఇవ్వగా గంటసేపటిలో నిధులు మంజూరు చేస్తామన్నారు కానీ గంటలు కాదు నెలలు, సంవత్సరాలు అయినా పట్టించుకునే వారులేరన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీకి ఓట్లువేసిన వారు బ్రిడ్జికోసం అడిగితే ఐదుగురు యువకులను జైల్లోపెట్టడం దురదృష్టకరం అన్నారు. జనగామ పోలీసులు దొంగలను పట్టుకోవడం చేతకాదు కానీ ప్రభుభక్తి చాటుతున్నారని ఎద్దేవాచేశారు. ఆర్ అండ్ బి ఇంజనీర్లు కేసులు పెడుతున్నారని వారు పనులు చేయించాలి కానీ కేసులు ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. బిల్లులు రాగానే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పెద్దపెద్దవాళ్లకి ఇప్పిస్తాడని, ఖజానాకు వచ్చే డబ్బులు మంత్రులు దోచుకుంటే ఖజానాకు రాని వాటిని ఈ ముఖ్యమంత్రి దండుపాల్యం ముఠా పంచుకుంటున్నారని ఆరోపించారు. అన్యాయం జరిగిన వారికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని, ఎవరికి మేము భయపడం అన్నారు. పదిహేను రోజులు జైల్లో పెట్టిన తరువాత దేనికి భయపడాలని, వారం రోజుల్లో పనికానట్లయితే వేలాదిమందితో కలెక్టరేట్ ముట్టడిస్తామన్నారు. వారం రోజుల్లో గానుగుపహాడ్ బ్రిడ్జి మొదలు కాకపోతే అందరం నిరసన తెలుపుతామని, వారు ఈరోజు ఒక్క గాడిదకు పెట్టారని, మేము వందల గాడిదలను, దున్నపోతులకు పెడతామని ఏవిధంగా ఎంతమందిని జైల్లో పెడుతారో చూస్తామన్నారు. ఈసందర్భంగా జనగామ ఏసీపీ నితిన్‌చేతన్ ఐపీఎస్ చేరుకుని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డితో మాట్లాడి వారికి బెయిల్ వచ్చేలా పోలీసులు సహకరిస్తారని, అదేవిధంగా ఆర్ అండ్ బి. ఈఈపై ఇచ్చిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వగా రాస్తారోకో విరమించారు. కార్యక్రమంలో బాల్దె సిద్దిలింగం, గాడిపల్లి ప్రేమలతారెడ్డి, తాళ్ల సురేష్‌రెడ్డి, మేకల కళింగరాజు, మసి ఉర్ రహామాన్, బైరగోని యాదగిరిగౌడ్ తోపాటు చీటకోడూరు, చౌడారం గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## విద్యుత్ సమస్య ఉంటే సిబ్బందికి సమాచారం అందించండి ఏఈ పాండు నాయక్

*నర్సింహులపేట నవంబర్ 5 ప్రభాతవార్త*

మండలంలోని వ్యవసాయ గృహాలలో ఎలాంటి విద్యుత్ సమస్య ఉన్న సిబ్బందికి సమాచారం అందించాలని విద్యుత్ శాఖ ఏఈ పాండు నాయక్ అన్నారు బుధవారం మండలంలోని బొజ్జన్నపేట గ్రామంలో విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పొలం బాటు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యవసాయ బావుల దగ్గర విద్యుత్ ట్రాన్స్ఫారం వద్ద ఎలాంటి కరెంటు సమస్య ఏర్పడిన తక్షణమే విద్యుత్ అధికారులకు సమాచారం అందించాలని తప్ప ఎవరు కూడా సమస్య పరిష్కరించేందుకు కరెంటు మీటర్లు ట్రాన్స్ఫారం వద్దకు వెళ్ళవద్దని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ కిషన్ లైన్మెన్ చలమయ్య సిబ్బంది శీను సుధాకర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## స్వామికి రూ.18వేలవైన వెండి పాత్రను బహుకరణ

*నర్సింహులపేట,నవంబర్05 ప్రభాతవార్త*

కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని మండల కేంద్రానికి చెందిన కోడి కవిత



కృష్ణ దంపతులు స్వామి వారికి రూ.18 వేల విలువగల వెండి పాత్రను బహుకరించారు.ఆలయ ప్రధాన అర్చకులు దేవేంద్ర శర్మకు అందజేశారు. అనంతరం వారికి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.భక్తులు కోరిన కోరికలు శ్రీ రాజరాజేశ్వర స్వామి నెరవేరుస్తారని దేవేంద్ర శర్మ అన్నారు.ఈ కార్యక్రమంలో సేవా సభ్యులు చౌడారపు శ్రీనివాస్, కొండ్రెడ్డి కాంతి రెడ్డి,కొండబత్తిని రవికుమార్,శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ మాజీ చైర్మన్ లు బొల్లం రమేష్ బాబు,మంచినీళ్ల లక్షీ ్మనారాయణ రెడ్డి ఉన్నారు.

## శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో కార్తీక శోభ

### తెల్లవారు జామునే నుంచే అభిషేకాలు ఉసిరి చెట్టు వద్ద మహిళల దీపారాధ

*నర్సింహులపేట,నవంబర్05 ప్రభాతవార్త*

పరమ శివునికి ప్రీతికరమైన కార్తీక మాసంలో అత్యంత పవిత్రమైన కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో తెల్లవారు



జామునే నుంచే కార్తీక శోభ సంతరించుకుంది.భక్తులు భారీగా తరలి రావడంతో ఆలయం కిటకిటలాడింది.భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు.దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ దేవేంద్ర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.మహిళలు ఉసిరి చెట్టు వద్ద దీపారాధన చేసి,వత్తులను వెలిగించారు.అనంతరం గ్రామానికి చెందిన గండి సతీష్ కుమార్తె భక్తులకు ఉచితంగా ప్రసాద వితరణ చేశారు.స్వామి వారి సేవా కార్యక్రమంలో చౌడవరపు శ్రీనివాస్,కొండబత్తిని రవికుమార్,కొండ్రెడ్డి క్రాంతి రెడ్డి,బత్తిని సంతోష్,బొల్లం రమేష్ బాబు,మంచినీళ్ళ లక్మినారాయణ,బద్రమ్మ,సుజాత తదితరులు ఉన్నారు.



## బాలిక ఆత్మహత్యా యత్నానికి కారకులను శిక్షించాలి

*గంగారం, నవంబర్ 5, ప్రభాతవా*

మ్తహబూబాబాద్ జిల్లా ముత్యాలమ్మగూడెం గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి బాధ్యులైన వారిని శిక్షి ంచాలని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు



సువర్ణపాక వెంకటరత్నం డిమాండ్ చేశారు. బాలిక గత నెల 31న ఆత్మహత్యయత్నానికి పాల్పడగా గుట్టు చప్పుడు కాకుండా, బాలిక తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండా ఎంజీఎం హాస్పటల్ వరంగల్ లో చేర్పించారని, ప్రస్తుతం చావు బ్రతుకుల మధ్య చికిత్స పొందుతుందని, పాఠశాల హెచ్ఎం నిరక్ష ్యంల్ల వల్లనే బాలిక ఆత్మహత్య యత్నానికి పాల్పడిందని వెంటనే ఐటీడీఏ పిఓ స్పందించి విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ కొత్తగూడ , గంగారాం మండలాల అధ్యక్షులు పూనేం సందీప్ , పెనక వెంకన్న, ఇర్ప రవి పాల్గొన్నారు.

## రోడ్డు పనులు ప్రారంభించాలని రాస్తారోకో

*కేసముద్రం, నవంబర్ 5, ప్రభాతవా*

మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలో గతంలో శంకుస్థాపన చేసిన రోడ్డు పనులు తక్షణమే ప్రారంభించి పూర్తి చేయాలని సీపీఎం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న మాట్లాడుతూ తాళ్లపూస పెల్లి ఎరుకల బజార్ నుండి వావిలాలకు, తాళ్ల పూస పెల్లి గ్రామపంచాయతీ నుండి అంబేద్కర్ కాలనీ వయ పెద్ద చెరువు కట్ట నుండి కొత్తూరు రోడ్డు కు రూ.5 కోట్ల నిధులు కేటాయించి శంకుస్థాపన చేసి రెండు సంవత్సరాలు అయినా పనులలో పురోగతి లేదని, ఎరుకల బజార్ నుండి వావిలాలకు కంకర పోసి వదిలేసారని, రైతులు పశువులు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని, అంబేద్కర్ నగర్ నుండి కొత్తూరు రోడ్డుకు పోయే పాత దారి వర్షానికి పెద్ద చెరువు కట్ట కింద కొట్టుకుపోయిందని, రైతుల వ్యవసాయ పనులకు ట్రాక్టర్లు వెళ్లడానికి ఇబ్బందిగా ఉందని తక్షణమే పనులు ప్రారంభించి పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే దశల వారి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి మాదా శ్రీనివాస్, తులసి మొగ్గ శేఖర్, తులసి మొగ్గ వెంకన్న, జాన్పాటి జ్యోతి, మయ్య మహేందర్, మల్లెల సుగుణమ్మ, మేకల భద్రమ్మ, నాగుల వెంకన్న, బత్తుల చిన వెంకటయ్య, పొన్నాల ఉపేందర్, బుద్ధారపు నాగన్న, భద్రయ్య పాల్గొన్నారు.




## పదోన్నతి పొందిన యాకయ్యకు సన్మానం

*గంగారం, నవంబర్ 5, ప్రభాతవార్త*

గంగారం గ్రామానికి చెందిన బూర్క యాకయ్య జిసిసి మేనేజర్ గా పదోన్నతి పొందగా స్థానిక మిత్రలాభ బృందం ఆయనను ఘనంగా సన్మానించారు. యాకయ్య సేల్స్ మెన్ స్థాయి నుండి అంచెలంచెలుగా



ఎదుగుతూ మేనేజర్ గా పదోన్నతి పొంది పదవి బాధ్యత లు చేపట్టడాన్ని హర్షిస్తూ గంగారం మండల మిత్రలాభ కుటుంబ అధ్యక్షుడు ఇర్ప బూచ్చి రాములు ఆధ్వర్యంలో బుధవారం ఆ కమిటీ సభ్యులు యాకయ్య దంపతులను శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రమశిక్షణతో వృత్తి నిబద్దతో ఉన్నత స్థాయికి ఎదిగి అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో మిత్రలాభ కుటుంబసభ్యులు మొల్కం లక్షీ ్మనర్సు, మూడీగా రామచందర్, పాపారావు, ఆనంతరవు సారయ్య, కృష్ణ, లక్షీ ్మనర్సు, సమ్మయ్య, మహేందర్, శ్రీనివాస్, కొమ్మయ్య పాల్గొన్నారు.

## రైతులకు నేల ఆరోగ్య కార్డుల పంపిణీ

*గంగారం నవంబర్ 5,ప్రభాతవా*

రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న రైతు నేస్తం కార్యక్రమం సందర్భంగా, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు ప్రారంభించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా గంగారం మండలంలో మొత్తం 4,428 నేల నమూనాలను సేకరించి, విశ్లేషణ అనంతరం రైతులకు నేల ఆరోగ్య కార్డులు బుధవారం వ్యవసాయ అధికారి వేణు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఏఓ, వేణు మాట్లాడుతూ, ఈ కార్డుల ద్వారా రైతులు తమ భూముల పౌష్టిక స్థితి, అవసరమైన ఎరువుల వివరాలు, పంటల మార్పిడి సూచనలు వంటి సమాచారాన్ని పొందగలరు. దీని ద్వారా పంట దిగుబడి పెరుగుతోందని, ఎరువుల వినియోగం సమతుల్యంగా ఉండి భూమి సారవంతం కాపాడబడుతుందని రైతులకు సాంకేతిక, శాస్త్రీయ అవగాహన పెంచడానికి ఒక మంచి వేదిక. నేల ఆరోగ్య కార్డులు రైతులకు భూమి పట్ల అవగాహనను పెంచుతాయి అని ఏఓ అన్నారుఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.






## శివాలయానికి పోటెత్తిన భక్తులు

### కార్తీక పౌర్ణమి ప్రత్యేక పూజలు

*గూడూరు, నవంబర్ 5, ప్రభాతవార్త*

కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా బుధవారం స్థానిక సనాతన శివాలయానికి భక్తులు పోటెత్తారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే కార్తీక పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేసారు. కాగా బుధవారం తెల్లవారుజాము నుండే ఆలయానికి చేరుకున్న భక్తులు ఆలయ ప్రదక్షిణ చేసి ప్రాంగణంలో దీపాలు వెలిగించారు. దీంతో ఆలయ ప్రాంగణం నలుదిక్కుల వెలుగుతున్న



దీపాలతో నిండిపోయింది. భక్తులు ఆది దేవతలను దర్శించుకొని మొక్కుకున్నారు. శివలింగానికి అభిషేకాలు నిర్వహించారు. అదే ప్రాంగణంలో ఉన్న నవగ్రహాలకు, నాగదేవతలకు పూజలు జరిపారు. ఏకశిలపై కొలువుదీరి ఉన్న శివపార్వతులను దర్శించుకునేందుకు భక్తులు



భారీ క్యూ కట్టారు. దైవ దర్శన ప్రక్రియ వేకువజాము నుండి మధ్యాహ్నం వరకు ఆ తర్వాత సాయంత్రం నుండి రాత్రి వేళ వరకు కొనసాగగా పెద్ద సంఖ్యలో భక్తులు బారులు తీరారు. ఇదిలా ఉండగా ముందుగా నిర్ణయించిన పూజా కార్యక్రమాలలో భాగంగా ఆలయ అర్చకులు ఉదయం నుండే అభిషేకాలు, అర్చనలు ప్రారంభించారు. ఉత్సవ మూర్తుల అభిషేక వేడుకలో భక్తులు ప్రత్యక్షంగా పాల్గొని పునీతులయ్యారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా స్థానిక శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో కూడా భక్తుల సందడి కొనసాగింది. ఈ ఆలయంలో కూడా భక్తులు ప్రమిదలు వెలిగించి స్వామి వారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## అమరుల ఆశయ బాటలో కొనసాగాలి

*గూడూరు, నవంబర్ 5, ప్రభాతవార్త*

పేద, బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అనేక పోరాటాలు చేసి అమరులైన వారి ఆశయాల బాటలో కొనసాగాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు. పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అమరవీరుల సంస్మరణ దినోత్సవాలలో భాగంగా బుధవారం మండలంలోని మచ్చర్ల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో రాసూరి యాకన్న, చిన్నం కోటి స్థూపల వద్ద జెండాలు ఎగురవేసి పార్టీ నాయకులు వారికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజల అభ్యున్నతి కొరకు అసమాన త్యాగాలు చేసి అనేక నిర్భంధాలు, జైలు జీవితాలు గడిపి పోలీసుల భూటకపు ఎన్‌కౌంటర్లలో అమరత్వం చెందిన పోరాట వీరులందరికీ జోహార్లు అర్పించాలని, వారి ఆశయసాధనకు తుదివరకు పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీ నాయకులు అడ్డూరి వెంకన్న, కొటెం సమ్మయ్య, జోగ లక్ష్మి, కొటెం అచ్చన్న, నర్సయ్య, వీరస్వామి, శ్రీను, ఉప్పలయ్య, మల్లయ్య, సుగుణ, సుభద్ర పాల్గొన్నారు.



# సిద్దుల గుట్టలో కార్తీక పౌర్ణమి పూజలు

**- స్వయంభూ సిద్దేశ్వరాలయంలో సామూహిక వ్రతాలు**

**- శివాలయాల్లో మహిళల పూజలు.. కార్తీకదీపోత్సవాలు**

**బచ్చన్నపేట, నవంబరు 5 ప్రభాతవార్త :**

కార్తీక మాసం కార్తీక పౌర్ణమి బుధవారం శివుడికి పూజలు చేస్తే కోటి జన్మల పుణ్యంవస్తుందని పవిత్రమైనదిగా భావిస్తారు. కార్తీక మాసం హరిహరాదులకు అత్యంత ప్రీతికరమైనమాసం. ధ్యానానికి, అర్చనలకు, అభిషేక పూజలకు, పౌర్ణిమ అత్యంత ప్రధాన మైనదని, కార్తీకమాసం అంతా వ్రతాన్ని పాటించడం చాలా శ్రేష్టంగా అలా పాటించలేని వాళ్లు కనీసం ఐదు రోజులు పాటించాలని పూజారులు తెలిపారు. కార్తీక శుద్ద ఏకాదశి నుండి పౌర్ణమి వరకు నియమబద్ధంగా ఉండటం, ఏకాదశి ఉపవాసంచేసి ద్వాదశి పారాయణం చేసి త్రయోదశి చతుర్దశిలలో దేవతార్చనలు చేసుకుంటూ పౌర్ణమినాడు ప్రత్యేకంగా ఉపవాసాది నియమాలతో వారి వారి శారీరక శక్తిని అనుసరించి ఉపవాసం ఆహార నియమాలు పాటిస్తూ భక్త జంటలు నోములు వ్రతాలను చేస్తే లేదా జపతాపము ఆరాధన చేయాలని పండితులు చెబుతున్నారు. కార్తీక పూర్ణిమ ధ్యానానికి విశేషమైనదని, శివవిష్ణు శక్తి ప్రాధాన్యతలు మూడు కలిగినటువంటి మహా పూర్ణిమ కార్తీక పౌర్ణమి అని, కార్తీక పౌర్ణమి నాడు ఉపవాసంచేసి రాత్రి జాగరణచేసి నృత్య గీత వాద్యతో నారాయణ సేవిస్తే వేయిగోవుల



దానంచేసిన ఫలితం కలుగుతుందని ధర్మశాస్త్రాలు చెబుతున్నాయి. కార్తీకపౌర్ణమి నాడు ప్రాతఃకాలంలో శివునికి విశేష పూజలు చేసినట్లైతే వారికి పరమేశ్వరుడు కరుణ కటాక్షం లభిస్తుందన్నారు. సూర్య భగవానుడు ఒక మహా అగ్నిలింగంగా ఉద్భవించాడు అగ్ని అంటే సృష్టి అంతటికీ మొదట ఉన్న తేజస్సు అని అర్థం. ఇది కేవలం పంచ భూతాలలో ఉన్న అగ్ని కాదు సృష్టికి మొదట ఉన్న ఆ పరంజ్యోతిని మనం భావన చేసి ఆరాధన చేస్తాం, వెలిగించ డం వరకే అది జ్యోతి, వేలిచాక నమస్క రించే సరికి పరంజ్యోతి అయిపోతుంది, ఎందుకంటే ఆ కార్తీక ఉసిరి దీపంతో పరమేశ్వరుని దర్శిస్తారు. ఒక జ్యోతిని వెలిగిస్తూ ఉన్నామంటే, జ్ఞాన దీపం వెలిగిస్తున్నామని అర్థం. జ్ఞాన దీపాన్ని ఎన్ని సంవత్స రములు శివపూజలు చేసిన ఫలితం కలుగుతుందని కృత్తిక నక్షత్రం అగ్నినక్షత్రం, యజ్ఞ ఫలప్రదాత అయినటువంటి పరమేశ్వరుడికి సంబంధించిన దివ్యమైన నక్షత్రంన ఉసిరిక దీపం, ఉసిరి దానం మోక్షదాయకంగా సూచిస్తారు.

**- నదీస్నానం విశేష ఫలితాలు..:**

సాత్విక దీప దర్శనం సిద్ధించే వరకు భౌతికంగా దీపా రాధన చేయాలని, కార్తీక పౌర్ణమి నాడు విశేషించి దేవతల తృప్తికోసం దీపాలు వెలిగించాలని, దేవతలు జ్యోతి స్వరూపులు కనుక దీపాలను చూసి సంతోషించి తృప్తి చెంది దీపారాధన చేయు వారికి ఆయురారోగ్యాలు ఐశ్వర్యాలు ప్రసాదిస్తారని పురాణాలు చెబుతున్నాయి. కార్తీక మాసం పౌర్ణమిని పురస్కరించుకొని సిద్దేశ్వర ఆలయంలో వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన భక్తులు సకుటుంబంతో సామూహిక నోములు వ్రత పూజలు జరిపారు. బుధవారం సిద్ధేశ్వర ఆలయంలో డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఎస్ఐ ఎస్కె హమీద్, ఆలయ కమిటీ చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, ఆలయ కార్య నిర్వహణ అధికారి వంశీ, జూనియర్ అధికారులు శ్రీనివాస్, లక్ష్మీకాంత్ రెడ్డి, అర్చకులు ఓం నమశ్శివాయ సదాశివుడు, మహా శివుడు, ఆలయ సిబ్బంది భాను ప్రకాశ్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, పలు శాఖల అధికారులు, పలు పార్టీల నాయకులు స్వయంభు సిద్దేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు మొక్కులు చెల్లించుకున్నారు. అదేవిధంగా మండలంలోని చిన్నరామన్చర్ల, పొచన్నపేట శివాలయముతో పాటుగా పలు గ్రామ శివాలయాల్లోను దీపారాధనలు పూజలు పెద్దఎత్తున భక్తులు పాల్గొని పూజలు జరుపుకున్నారు.

# జిల్లావ్యాప్తంగా కార్తీకదీపోత్సవాలు

**- శివకేశవాలయాలలో అభిషేకాలు.. వ్రతాలు**

**జనగామ టౌన్, నవంబరు 5 ప్రభాతవార్త :**

జిల్లా వ్యాప్తంగా కార్తీక శోభతో అన్ని దేవాలయాలలో దీపాల వెలుగులు, భక్తుల ప్రత్యేకపూజలు, అభిషేకాలతో సందడి నెలకొన్నాయి. హరిహరులిద్దరికి కార్తీకపౌర్ణమి అతనయంత ప్రీతికరమైనందున ఈరోజున దీపదానం చేస్తే సకల పాపాలు తొలగి మోక్షం కలుగుతుందని చెబుతారు. దీనివల్ల సమస్త జ్ఞానం కలుగుతుందని, సకల సంపదలు సిద్ధిస్తాయని ప్రతీతి. కార్తీకమాసంలో చేసే దీపదానం వలన స్వర్గప్రాప్తి కలుగుతుందని, అలాగే కార్తీక పౌర్ణమినాడు చేసే సాలగ్రామదానం, ఉసిరికాయల దానం వల్లకూడా పాపాలు నశిస్తాయని, ఏడాదంతా





దీపం పెట్టని పాపం ఈరోజుదీపం పెడితే ఆ పుణ్యం లభిస్తుందని పెద్దలు చెబుతారు. గంగా, గోదావరి మొదలైన పుణ్యనదుల్లో కార్తీక దీపాలను వదలడం కూడా కన్నుల పండువగా జరుపుతారు. ఈ కార్తీక పౌర్ణమి వేడుకలను జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లో భక్తులు అత్యంత సంతోషకరమైన వాతావరణంలో దీపారాధనలతోపాటు శివకేశవాలయాలలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహిస్తూ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం వ్రతాలు, సాయంత్రంవేళ ఆలయాలు, ఇండ్లల్లో దీపాలంకరణలు చేసి భక్తులు తమ భక్తిచాటుకు న్నారు. శివాలయాలలో భక్తుల అభిషేకాలతో కిక్కిరిస ి పోయాయి. ఈసందర్భంగా ప్రతీ ఇంటింటా భక్తులు తులసిమాతను ఈరోజు ప్రత్యకంగా పూజచేస్తారు. ఉసిరికొమ్మను తులసిచెట్టు మొదట్లో పెట్టి కళ్యాణం నిర్వహించిన అనంతరం దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జనగామ పట్టణంలోని పోలీస్‌స్టేషన్ వద్దగల శ్రీరామలింగేశ్వ రాలయం, చెన్నకేశవస్వామి ఆలయం, చీటకోడూ రులోని శివాలయంతో పాటు బచ్చన్న పేటలోని సిద్దేశ్వరాలయంలో డీసీపీ బి.రాజమహేంద్రనాయక్‌త ోపాటు స్థానిక ఎస్ఐ హమీద్ ప్రత్యేకపూజలు నిర్వహించారు. అలాగే పాలకుర్తి శ్రీసోమేశ్వరాలయాలలో భక్తుల శివారాధనలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించి అనంతరం స్వామివారి ఆశీస్సు లు, తీర్థప్రసాదాలు స్వీకరించారు. చిల్పూరు శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి ఆలయంలో రమా సహిత సత్యనారాయణ స్వామికి సామూహిక వ్రతాలు నిర్వహించారు. రఘునాథపల్లిలోని శ్రీ మహాదేవస్వామి ఆలయంలో భక్తులు స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించి దీపాలు వెలిగించి శివయ్యను ఆదరించారు. తరిగొప్పులలోని శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవస్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలలలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని వ్రతకల్పాన్ని ఆచరించి తరించారు.

## శ్రమదానంలో ఎన్ఎస్ఎస్ వాలంటరీ

**భీమదేవరపల్లి నవంబర్ 4 ప్రభాతవార్త:**



ఏకే వి ఆర్ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో శ్రమ దానం చేశారు. బుధవారం రోజున కళాశాల పాల్ భూపతి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటరీలు తెలంగాణ రాష్ట్రంలో ప్రతిదీ వీరభద్ర స్వామి ఆలయం చుట్టూ ప్రాంగణం పరిశుభ్రంగా ఉండేందుకు శ్రమదానం చేశారు. అనంతరం చంటయ్యపల్లి, ముస్తాపూర్ గ్రామాల్లో 150 వాలంటరీలు గ్రామాల్లో ఉన్న దారులను శుభ్రం చేసి గ్రామ ప్రజల అభినందనలుపొందారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ ఓదెలు ,భారతి, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణీ

**చెన్నారావుపేట, నవంబర్ 5, ప్రభాతవార్త**




మండల పరిధిలోని పాత ముగ్దంపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధిత కుటుంబానికి బుధవారం బియ్యం పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన మాదాసి గౌరమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఏమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు వారు మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పోలేపెల్లి బిక్షపతి, గ్రామ పార్టీ అధ్యక్షులు ననుమాస వీరాస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ అలవాల శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు గాండ్ల రాజేందర్, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రమేష్, శంకేషి రంజిత్, మాదాసి పాల్సన్, మాదాసి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ కు మద్దతుగా వరంగల్ ఎంపీ, కార్పొరేటర్ల,ప్రచారం

**నవంబర్ 5 కాజీపేట మండల్(ప్రభాతవార్త)**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని. రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు జి డబ్ల్యూ ఎం సి కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ల ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ రహమత్ నగర్ బోరబండ లో ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ చేతు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, వరంగల్ ఎంపీ కడియం.కావ్య ఈ యొక్క కార్యక్రమంలో 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ శ్రీ సయ్యద్ రజాలితోపాటు 62 ఐదవ డివిజన్ కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్ పోతుల శ్రీమాన్ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు బంక సరళ గుంటి స్వప్న నసీం జః రహమతులిసా మేరీ వరంగల్ ఫిషరీస్ చైర్మన్ ప్రణయ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

